CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 38 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | బుధవారం 15 అక్టోబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :38 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | WED 15 OCTOBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'

## చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

## విశాఖలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు

- రూ.88,628 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఏపీ ప్రభుత్వంతో ఢిల్లీలో అవగాహన ఒప్పందం
- 1.88 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అంచనా
- భారత్‌లోనే తొలి 'గూగుల్ ఏఐ హబ్' విశాఖలో ప్రారంభం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

- ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి... విశాఖ ఏఐ హబ్ పై గూగుల్ కీలక ప్రకటన
- అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రం

**పధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

- ప్రధాని మోదీ, మంత్రి లోకేశ్ కృషి తోనే ఇది సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- ప్రతి కుటుంబానికి ఏఐని చేరువ చేయడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- మోదీ, చంద్రబాబు లాంటి దార్శనిక నేతల వల్లే ప్రాజెక్టు సాకారమైందన్న నిర్మలా సీతారామన్









వివరాలు 2లో..



## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు


- విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- దేశానికి డేటా సెంటర్లు కొత్త రిఫైనరీల వంటివని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- సముద్రగర్భ కేబుల్ ద్వారా ఆసియా దేశాలతో విశాఖ అనుసంధానం
- వికసిత భారత్ లక్ష్య సాధనలో ఇదొక ముందడుగు అన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

వివరాలు 2లో..





## బ్యాంకుల తీరుపై మండిపడ్డ విజయ్ మాల్యా



- తాను తీసుకున్న రుణాలకు మించి బ్యాంకులు తన నుంచి రికవరీ చేశాయని ఆరోపణ
- ఆస్తుల రికవరీల వివరాలను బయటపెట్టడంలేదని ఆగ్రహం
- రూ.14 వేల కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర మంత్రి అంగీకరించారన్న మాల్యా

వివరాలు 2లో..

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు

### లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్



- పహల్గామ్ తరహా దాడికి ప్రయత్నించవచ్చన్న కటియార్
- భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని స్పష్టీకరణ
- పాకిస్థాన్ తన బుద్ధిని మార్చుకోవడం లేదన్న కటియార్

వివరాలు 2లో..

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు



- విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ
- జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్
- 27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన
- పెండింగ్‌లో ఉన్న డీఏలు, అపరిమిత వైద్య సదుపాయం అమలు చేయాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

### సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం..

## నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

- పరస్పరం ప్రత్యేక ఛార్జీ వసూలు చేస్తున్న ఇరుదేశాలు
- అమెరికా జెండాతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని వసూలు చేస్తామన్న చైనా
- చైనా నిర్మించిన నౌకలకు ప్రత్యేక మినహాయింపు ఉంటుందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమెరికా - చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా, ఇరుదేశాలు నౌకలపై పరస్పరం ప్రత్యేక ఫీజులను ప్రకటించాయి. అమెరికా యాజమాన్యంలోని నౌకలు, అమెరికా నిర్వహించే లేదా ఆ దేశపు జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని

వివరాలు 2లో..





## లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో వేగవంతమైన దర్యాప్తు
- రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు
- హైదరాబాద్, బెంగళూరులోని నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు
- కీలక నిందితుడి వాంగ్మూలం ఆధారంగా దాడులు చేపట్టిన అధికారులు
- ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్రంగా ఖండించిన వైసీపీ నేతలు

వివరాలు 2లో..





## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
- తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
- మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవం తమయ్యేలా

వివరాలు 2లో..

### సీఎం పదవిపై సిద్ధరామయ్య

## కీలక వ్యాఖ్యలు..

### కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు



- సీఎం పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య భిన్నాభిప్రాయాలు
- ఎమ్మెల్యేల మద్దతు లేనిదే ఎవరూ సీఎం కాలేరని స్పష్టం చేసిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఆశీస్సులు కూడా ముఖ్యమేనని వ్యాఖ్య
- నవంబర్‌లో నాయకత్వ మార్పు ప్రచారంపై ఊపందుకున్న చర్చ
- మంత్రులతో విందు భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని వెల్లడి

వివరాలు 2లో..



## ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది

- హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- అయోధ్యలో కొత్తగా ఎన్ఎస్‌జీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు అమిత్ షా ప్రకటన
- ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ అనుసరిస్తున్నాం
- ఉగ్రవాదుల వెన్ను విరిచిన ఆపరేషన్ సిందూర్, మహాదేవ్
- కమాండోల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు.

### ఆ ప్రాజెక్టు విషయంలో ఏపీ

## ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ లేఖ

- పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో లేఖ రాసిన తెలంగాణ
- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి
- టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి





పెన్ పవర్ డెస్క్:పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బాలయ్యకు మంత్రి పదవి...?

తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరు అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణ దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు. 2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టిడిపి అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉన్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు.తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం.. నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

- మొదటి పేజి తరువాయి
వసూలు చేయనున్నట్లు చైనా ప్రకటించింది. చైనాలో నిర్మించిన నౌకలకు మాత్రం ఈ ఛార్జీ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఇదివరకే అమెరికా కూడా చైనా నౌకలపై ప్రత్యేక ఫీజును వసూలు చేస్తోంది.అమెరికా విధిస్తున్న అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. వాణిజ్య యుద్ధం, టారిఫ్ల అంశంపై తమ వైఖరి స్థిరంగా ఉందని, అమెరికా ఈ తరహా యుద్ధం కోరుకుంటే తాము చివరి వరకు పోరాడుతామని పేర్కొంది. ఒకవేళ చర్చలు జరపడానికి సిద్ధమైతే, అందుకు తమ తలుపులు తెరిచే ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు.

## సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు..

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తూ, సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అధిష్ఠానం అభిప్రాయం ఉంటే సరిపోదని, అత్యధిక ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరని ఆయన సోమవారం స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది.ఇటీవల ఓ ప్రాంతీయ చానల్‌తో మాట్లాడిన డీకే శివకుమార్, సీఎం ఎంపికకు అధిష్ఠానం అభిప్రాయం ఒక్కటే సరిపోతుందని, ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా సిద్ధరామయ్య బదులిస్తూ "ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు. మెజారిటీ మద్దతు తప్పనిసరి. అయితే, అధిష్ఠానం ఆశీస్సులు కూడా కచ్చితంగా ఉండాలి. రెండూ ముఖ్యమే" అని తేల్చిచెప్పారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ నాటికి రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగవచ్చని చెబుతూ, దీనిని కొందరు పార్టీ నేతలు 'నవంబర్ విప్లవం'గా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు సిద్ధరామయ్యకే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోదని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల తన కేబినెట్ సహచరులతో కలిసి ఏర్పాటు చేసిన విందు భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని సిద్ధరామయ్య కొట్టిపారేశారు. "ఆ విందు భోజనానికి, కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు ఎలాంటి సంబంధం లేదు. నేను తరచుగా ఇలాంటి విందులు ఏర్పాటు చేస్తుంటాను. అదొక సాధారణ సమావేశం మాత్రమే" అని ఆయన వివరించారు.

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'..

ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం ఢిల్లీలో ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.88,628 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. 'గూగుల్ ఏఐ హబ్' పేరుతో ఏర్పాటయ్యే ఈ కేంద్రం, భారతదేశంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలవనుంది. అమెరికా వెలుపల గూగుల్ నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే తదితరులు పాల్గొన్నారు.

**లక్షల ఉద్యోగాలు.. రాష్ట్రానికి ఆదాయం**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028-2032 మధ్య కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరవచ్చని భావిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ డేటా సెంటర్ రాకతో విశాఖ నగరం పూర్తిస్థాయి 'ఏఐ సిటీ'గా రూపాంతరం చెందనుంది.గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలే ఈ ఒప్పందానికి పునాది వేశాయి. ఈ డేటా సెంటర్‌తో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్స్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా రాష్ట్రానికి పన్నుల రూపంలో కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

**విశాఖలో గూగుల్ డేటా సెంటర్.. ప్రధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివ ృద్ధిలో మరో కీలక మైలురాయి పడనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడం పట్ల సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి క ృషికి నిదర్శనమని వారు అభివరి?ంచారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టును విశాఖకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష?వ్, నిర్మలా సీతారామన్‌లకు ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ క ృషిని కూడా ఆయన అభినందించారు. తాను ఎప్పటినుంచో టెక్నాలజీతో అనుసంధానమై ఉన్నానని, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం నుంచి ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నానని గుర్తుచేశారు. "ప్రతి కుటుంబానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని చేరువ చేయడంతో పాటు, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటం ఒక గొప్ప పరిణామమని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేతల వల్లే ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆమె ప్రశంసించారు. "కేంద్రంలో, ఏపీలో ప్రగతిశీల విధానాలు, నిర?యాల్లో వేగం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటికే ఏపీలో అనేక సేవలు డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి, కాబట్టి ఈ డేటా సెంటర్‌కు ఏపీ సరైన ప్రదేశం" అని ఆమె అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ ఎంతో అవసరమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు. ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌పై తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి సేవలకు గూగుల్ మరింత సహకారం అందించాలని కోరారు.కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గూగుల్ నిర్ణయం దేశంలోని ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకువస్తుందన్నారు. "టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకం. కేంద్రం తీసుకొచ్చిన డేటా సెంటర్ పాలసీ వల్లే ఇలాంటివి సాధ్యమవుతున్నాయి" అని వివరించారు. ఈ డేటా సెంటర్‌తో పాటు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నగరం దక్షిణాసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో అనుసంధానమవుతుందని తెలిపారు. మయన్మార్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు గూగుల్ సహకరించాలని ఆయన కోరారు. ఏఐ వల్ల ఉద్యోగాలపై నెలకొన్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా టెక్ నిపుణులకు మరిన్ని అవకాశాలు వస్తాయని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. మొత్తంగా, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తోంది.

## లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. మంగళవారం ఉదయం హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులోని ఆయన నివాసాలు, కార్యాలయాలపై నాలుగు సిట్ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో మిథున్ రెడ్డిని అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని సిట్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డిని జూలైలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించగా, ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విచారణలో భాగంగా గతంలోనూ విచారించారు. సిట్ దాఖలు చేసిన 300 పేజీల చార్జ్‌షీట్‌లో మిథున్ రెడ్డిని నాలుగో నిందితుడిగా (ఏ-4) చేర్చారు.మరోవైపు, ఈ దాడులను వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని, చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, అంబటి రాంబాబు తదితరులు ఆరోపించారు. మిథున్ రెడ్డి తన ఆస్తులన్నింటినీ ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. తాము న్యాయస్థానాల్లో పోరాడి నిజం నిరూపిస్తామని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మిథున్ రెడ్డి ఇటీవల కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం, అమెరికా పర్యటనకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం వంటి పరిణామాల నడుమ ఈ సోదాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బ్యాంకుల తీరుపై మండిపడ్డ విజయ్ మాల్యా

బ్యాంకుల నుంచి తీసుకున్న వేల కోట్ల రుణాలను తీర్చకుండా విదేశాలకు పారిపోయిన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాజాగా భారతీయ బ్యాంకులపై తీవ్రంగా మండిపడ్డారు. బ్యాంకుల తీరు సరిగా లేదని, తన ఆస్తుల రికవరీకి సంబంధించిన వివరాలను దాస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాను తీసుకున్న రుణాల కన్నా ఎక్కువగా బ్యాంకులు రికవరీ చేశాయని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి కూడా ఈ విషయాన్ని అంగీకరించారని, తన ఆస్తుల రికవరీ ద్వారా బ్యాంకులు రూ.14,100 కోట్ల మేర సేకరించాయని చెప్పారన్నారు. దాదాపు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారని మాల్యా గుర్తుచేశారు. ఆస్తుల రికవరీ ద్వారా తన రుణానికి సంబంధించిన చెల్లింపులు పూర్తయినా బ్యాంకులు మాత్రం రికవరీ ప్రక్రియను ఆపలేదని ఆయన విమర్శించారు.రికవరీ చేసుకున్న సొమ్ముపై భారతీయ బ్యాంకులు పూర్తి వివరాలను వెల్లడించేవరకు తాను యూకేలో ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోనని విజయ్ మాల్యా స్పష్టం చేశారు. తన ఆస్తుల రికవరీకి సంబంధించిన ఖాతా వివరాలను అందించాలని విజయ్ మాల్యా పలుమార్లు కోర్టుల ద్వారా బ్యాంకులను అభ్యర్థించారు. ఈ విషయంపై మాల్యా తాజాగా మరోమారు కరా?టక హైకోర్టును ఆశ్రయించారు.

## ఆ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ లేఖ

- మొదటి పేజి తరువాయి
విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు.డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం – బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

- మొదటి పేజి తరువాయి
చూడాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెడుతోందని ఆమె ఆరోపించారు.ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా,

7500 మంది జూనియర్ లైన్‌మన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు

పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు.పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్ కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది.ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత భారత్ పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాద నిర్మూలనకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది.

## ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది

- మొదటి పేజి తరువాయి
హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్ములలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్ మహాదేవ్' వంటి ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా, రూ. 141 కోట్ల వ్యయంతో 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ప్రత్యేక శిక్షణా కేంద్రానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది కమాండోలకు అత్యాధునిక శిక్షణ అందించనుందని తెలిపారు. అలాగే, 2019 నుంచి సీఏపీఎఫ్ సిబ్బంది 6.50 కోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారని ఆయన కొనియాడారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## పక్షుల సమస్యతో ప్రమాదం లేదు,పరిశుభ్రతే పరిష్కారం కలెక్టర్ హరేందిర ప్రసాద్





**విశాఖ దక్షిణం ,పెన్ పవర్,అక్టోబర్ 14:** విశాఖ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎయిర్‌పోర్టు పర్యావరణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు, డ్రైన్ల ద్వారా మురుగు నీరు, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను సూచించారు. పోర్టు ట్రక్ పార్కింగ్ ప్రాంతంలో లారీ డ్రైవర్లు ఎయిర్‌పోర్టు గోడ సమీపంలో ఆహార పదార్థాలు పారేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.


ఆహార వ్యర్థాల కారణంగా పక్షులు చేరి విమాన రాకపోకలకు ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి," అని కలెక్టర్ హెచ్చరించారు.

మేఘాద్రిగెడ్డ, ఇతర గెడ్డ ప్రాంతాల్లో చెత్త పూడికలను క్రమం తప్పకుండా తొలగించేలా చర్యలు తీసుకోవాలని, ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో నిర్మాణ సామగ్రి లేదా చెత్తను డంపింగ్ చేయకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎయిర్‌పోర్టు అథారిటీ, విశాఖపట్నం పోర్టు, ఐఎన్ఎస్ డేగా, జీవీఎంసీ, ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం

### ప్రచారం ఎక్కువ, ఉద్యోగాలు తక్కువ గుడివాడ అమర్నాథ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14 :**విశాఖలో గూగుల్ పేరుతో జరుగుతున్న డేటా సెంటర్ ఒప్పందం ప్రజలను మోసం చేసే ప్రకట నలేనని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు.విశాఖ నగరంలో మీడియాతో మాట్లాడిన ఆయన చంద్రబాబు కుదుర్చుకున్న ఒప్పందంలో రూ 22,000 కోట్ల రాయితీలు ఇచ్చి కేవలం 200 ఉద్యోగాలు మాత్రమే కల్పించడమే తతంగమని అన్నా రు. గూగుల్ డేటా సెంటర్ పేరుతో అసలు ప్రాజెక్టు ఆదానీ భాగస్వామ్యంతోనే వస్తోంది. వైయస్ జగన్ హయాంలోనే దానికి పునాది పడింది. ఇప్పుడు చంద్రబాబు దానిని ప్రచార ముసుగులో చూపిస్తున్నారు అని విమర్శించా రు.రాష్ట్రానికి వచ్చే ఆదాయం, స్థానిక యువతకు లాభం ఏమిటో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. ఒక్క డేటా సెంటర్ నడవడానికి గంటకు ఒక మిలియన్ యూనిట్ల విద్యుత్, 5 టీఎంసీల నీరు కావాలి. ఇవన్నీ ఎక్కడి నుంచి తెస్తారు? ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ఆయన ప్రశ్నించారు.అమర్నాథ్ తెలిపారు, డేటా సెంటర్ వల్ల ఉద్యోగాలు రావన్న విషయం ప్రపంచవ్యాప్తంగా తెలిసినదే. కానీ, చంద్రబా బు,లోకేష్ తండ్రీకొడుకులు దాన్ని యువత రక్షణగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నా రు. గూగుల్ డెవలప్‌మెంట్ సెంటర్ అయితేనే ఉపాధి అవకాశాలు వస్తాయి, డేటా సెంటర్ వల్ల కాదు" అన్నారు.

రాష్ట్రానికి భారీ రాయితీలు ఇస్తూ, ప్రజలకు లాభం లేకుండా ఒప్పందం కుదుర్చుకోవడం దోపిడీ అని ఆయన అభివర్ణించారు. మా ప్రభుత్వం ఉద్యోగావకాశాలే లక్ష్యంగా పెట్టుకుం ది వీరి ప్రభుత్వం మాత్రం ప్రచారమే లక్ష్యంగా పెట్టుకుంది అని గుడివాడ అమర్నాథ్ ఎద్దేవా చేశారు.



## ఉపాధి హామీ కూలీలకు ఇ-కెవైసీ తప్పనిసరి

### నవంబరు నుండి ముఖ ఆధారిత హాజరు అమలు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాలు

**అనకాపల్లి, పెన్ పవర్ అక్టోబర్ 13 :** ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలందరూ నవంబరు నెల నుండి ముఖ ఆధారిత (ఫేస్ ఆథెంటికేషన్) హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలి, అందుకు ముందుగానే ఇ-కెవైసీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్పష్టం చేశారు.

సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ పథక అమలు పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబరు నెల నుండి కూలీలకు హాజరు నమోదు చేయాలన్నా, వారికి వేతనాలు చెల్లించాలన్నా ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా ఉండాలని, అందువల్ల ఇ-కెవైసీని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా, ప్రతి మండలంలో ఒక మేజిక్ డ్రెయిన్ పూర్తిచేయాలని, ఉపాధి హామీ పనులను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. కూలీలకు కనీస వేతనం అందేలా పనులు కేటాయించాలి అని చెప్పారు.

ఇంటి నిర్మాణాలకు 90 పనిదినాలు కల్పించాలని, అలాగే పీఎంఏవై 1.0 పథకం డిసెంబర్ 2025 నాటికి పూర్తికావాల్సి ఉన్నందున లబ్ధిదారులందరూ ఆ ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఉపాధి హామీ పథకం ద్వారా 2000 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే 2050 ఎకరాల్లో పనులు పూర్తి చేసినట్లు వివరించారు. ఆ వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు.

అలాగే మండలాలకు మంజూరు చేసిన నీటి కుంటలు, పశువుల షెడ్లు వంటి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. సోషల్ ఆడిట్‌లో గుర్తించిన రికవరీలను వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయి కార్యక్రమాన్ని పాయకరావుపేట మండలం నామవరం గ్రామ లేఅవుట్‌లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుకు లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, డుమా పీడీ పూర్ణిమాదేవి, డిపిఓ సందీప్ తదితర అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు

## 59 మంది బాలికలు కేజీహెచ్ నుండి డిశ్చార్జ్

### మిగిలినవారికి నిరంతర వైద్య శ్రద్ధ

### రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో అస్వస్థ తకు గురైన 65 మంది విద్యార్థినిలకు సమగ్ర వైద్య సేవలు అందించగా, వీరిలో 59 మంది పూర్తిగా కోలుకొని కేజీహెచ్ నుండి డిశ్చార్జ్ అయ్యారు.రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంగళవారం ఉదయం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినిలను పరామర్శించి, వారికి అందుతు న్న వైద్యసేవలను సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు.మంత్రిది ప్రకారం, అస్వస్థతకు గురైన 65 మంది బాలికలలో జాండీస్ మరియు జ్వరంతో బాధపడుతున్నవారికి మెరుగైన వైద్య సేవ అందించబడింది. మిగిలిన 6 మంది విద్యార్థినిలలో ముగ్గురిని ఈ సాయంత్రం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. మరొక ముగ్గురిని పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయబడుతుంది.మధ్యాహ్న సమయం లో విద్యార్థుల శ్రద్ధను ఆకర్షించేందుకు డ్రాయింగ్ పుస్తకాలు, పెన్నులను సమకూర్చిన వైద్యా ధికారులను మంత్రి అభినందించారు. అలాగే పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాలికలలో చాలామందిని ఇప్పటికే డిశ్చార్జ్ చేశారు.మంత్రి వివరించినట్లు, రాష్ట్రం లోని హాస్టల్స్, ఏకలవ్య స్కూల్స్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు, చిన్నచిన్న రిపేర్ల కోసం సీఎం మొత్తం రూ. 90 కోట్లను మంజూరు చేశారు.

## మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**అక్కయ్యపాలెం, పెన్ పవర్, అక్టోబర్ 14,:** ఈ రోజు 44వార్డు అక్కయ్యపాలెం హైవే పక్కన గ్రీన్ బెల్ట్ పార్కు వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాలు ప్రారంభమైంది. కార్యక్రమం ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,రాష్ట్ర,పార్లమెంట్,పార్టీ మండల అధ్యక్షులు,సిటీ నాయకులు,సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,మాజీ రాష్ట్ర మరియు మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్%ు%డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు%ు% సభ్యులు,కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులు తో కలసి పాల్గొన్నరూ.

## 17న అంతరకళాశాలల గణిత పోటీలు

**జానాపురం, పెన్ పవర్ ఆక్టోబరు 14** జ్ఞానాపురంలోని సెయింట్ జోషప్ మహిళాకళాశాలలో ఈనెల 17వ తేదిన మ్యాత్మాట్రిక్స్ 2కె.25 పేరిట అంతర కళాశాలల గణిత పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశా ఎలప్రిన్సిపాల్ డ్యాక్టిస్టర్ పైజీ తెలిపారు.గణిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈపోటీలను సంబం దించిన పోస్టురును మంగళవారం ఆవిష్కరించారు. విద్యార్థుల్లో మేధాకౌశల్యాన్ని,, అంతర్గత ప్రతిభా పాట వాలని ప్రోత్సహించే విధంగా ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత విభా గద్యక్షులు డా.సుజాత,కె.కె సౌజన్య .డా.గౌరీశంకర్,జి.యోజన,ఎస్.శ్రీరాం,సునీత చౌదరి,డా.పీకే. జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కంఠక పాలనకు చరమగీతం ప్రజలు అభినందనీయులు



ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల

**గాజువాక : పెన్ పవర్ ,అక్టోబర్ 14** ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ఉన్న వ్యతిరేకతను స్పష్టంగా చూపిందని ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గాజువాక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కల్తీ మద్యంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయాయని పేర్కొన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీని కేవలం 11 స్థానాలకు పరిమితం చేయడం ప్రజల చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. కల్తీ మద్యం వ్యవహారంలో వైసీపీ నాయకులే నిజాలను ఒప్పుకున్నారని, ఇప్పుడు వారికి ఏ సమాధానం ఉందో చెప్పాలని ప్రశ్నించారు. 67వ వార్డుకు చెందిన కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డికి ఒక రాజకీయ పార్టీ నడిపే నైతిక హక్కు లేదని తెలిపారు. వైసీపీ నాయకుల అబద్ధపు మాటలను ఇప్పుడెవరూ నమ్మరని అన్నారు. కల్తీ మద్యం తయారీలో ముఖ్య సూత్రధారులుగా ఉన్న జోగు రమేష్, జగన్ మోహన్ రెడ్డి వంటి వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు శివప్రసాద్, టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ,టీడీపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గుర్రం నూకరాజు, గాజువాక బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పిన్నింటి భాస్కర్ రావు, సత్య రావు, శ్వేతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఈకేవైసీ తప్పనిసరి: ఏపీఓ రామ్ ప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 14:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్)లో భాగంగా ఉపాధి పొందాలనుకునే ప్రతి జాబ్ కార్డు కలిగి ఉన్న వ్యక్తికి ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఏపీఓ రామ్ ప్రసాద్ తెలిపారు.అతను తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఉపాధి పనులు చేయాలంటే ముద్ర ఆధారిత హాజరు తప్పనిసరిగా అమలులో ఉన్నందున, శ్రామికుల ఈ కేవైసీ పూర్తవ్వకపోతే వారికి పని అవకాశాలు లభించవు. ఈ కారణంగా, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తాము నివసిస్తున్న గ్రామ పంచాయతీకి వెళ్లి సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తక్షణమే ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జాబ్ కార్డు ద్వారా హౌసింగ్ మరియు ఇతర ప్రభుత్వ పథకాల మంజూరులోనూ ప్రధాన పాత్ర పోషిస్తున్నందున, అది చెల్లుబాటు కావాలంటే ఈ కేవైసీ అవసరం అని స్పష్టం చేశారు.

## నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే వయోజన విద్యా కార్యక్రమం.

- హుకుంపేట స్థానిక బెతస్థ ప్రార్ధన మందిరంలో ఏర్పాటు చేసిన సేవాభారత్.



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 14** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం. స్థానిక బెతస్థా ప్రార్థన మందిరంలో సేవా భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ మరియు పంచాయతీ అధ్యక్షులు వండాలి నాగేశ్వరరావు. హాజరయ్యారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దే కార్యక్రమంగా మారుమూల ప్రాంతాలలో వృద్ధులకు. మరియు విద్య లేని వారికి విద్య నేర్పించాలని దృఢమైన సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హుకుంపేట మండలంలో ఆరు గ్రామాలను గుర్తించి వయోవిద్య పాఠశాలను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో చదువుకున్న వారిని ఉపాధ్యాయులుగా నియమించి నేటి నుంచి వయోజన విద్యా కార్యక్రమం ఒక సంవత్సరం పాటు ఉచితంగా. ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు అక్టోబర్ 14న. విద్యార్థులకు అవసరమైనటువంటిది పుస్తకాలు పలకలు బలపాలు, పెన్నులు పెన్సిల్లు బ్లాక్ బోర్డులు శుద్ధ ముక్కలు లైట్లు తదుపరి మొదలగు అవసరమైన వస్తువులను ఆ గ్రామ టీచర్లకు అందించారు.

ఈ కార్యక్రమాన్ని సేవా భారతి డైరెక్టర్ కోఆర్డినేటర్ ఈ శ్యాంపాల్ కి పర్సన్ సిహెచ్ దైవ కృప. ఫెసిలేటర్ ఏ సాల్మన్ రాజ్. మరియు వయోజన విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## పెదవలస కాఫీ రైతుల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు

కాఫీ రైతులకు న్యాయం జరగాలని డిమాండ్





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 14**:అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలస గ్రామంలో కాఫీ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. ఎన్.హెచ్ -516ఈ జాతీయ రహదారి నిర్మాణం పనుల కారణంగా తమ భూములు కోల్పోయిన 77 మంది రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాల్గొన్నారు. రైతులతో కలిసి దీక్షలో కూర్చునిన ఆయన, "కాఫీ రైతులకు న్యాయం జరిగే వరకూ నేను వారికి అండగా ఉంటాను," అని తెలిపారు.రహదారి పనులు మొదలు పెట్టేసారు కనుక తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నది కాఫీ రైతుల ప్రధాన డిమాండ్. ప్రభుత్వ నిర్లక్ష్యంతో తమ జీవనాధారం నశించిందని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు, సంఘ నాయకులు మాట్లాడుతూ %-% "నష్టపరిహారం లేకుండా పనులు కొనసాగితే, దీక్షలు మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు.

## 87వ వార్డులో డ్వాక్రా మహిళల తో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం




**గాజువాక : పెన్ పవర్ ,అక్టోబర్ 14** జీవీయంసి 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ సి కణితి యాదవ్ స్ట్రీట్ లో డ్వాక్రా సంఘం మహిళలతో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో.. దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు. వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు విజయరామరాజు,పోతల కృష్ణ, సుందర్ సునీల్, వెంకటేష్, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో సులభ సౌకర్యాల కోసం కొత్త అడుగు

15 లక్షల రూపాయల నిధులతో సులభ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 14:**అల్లూరి జిల్లా జీకే వీధి మండల కేంద్రంలో మంగళవారం అత్యంత ఉత్సాహంగా సులభ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ప్రాజెక్టు జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి మండల పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో, స్థానిక జడ్పీటీసీ కిముడు శివరత్నం యొక్క 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న సులబ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా జీకే వీధి సర్పంచ్ కొర్ర సుభద్ర, వంచుల సర్పంచ్ వనపల కాసులమ్మ, గుమ్మిరేగుల సర్పంచ్ ముర్ల కమల, ల కవర్ పేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, కంకిపాటి సత్యనారాయణ,కొర్ర బీమా రాజు, వైసీపీ మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్,వాణిజ్య విభాగ అధ్యక్షులు వనపల రాజేష్,నాయకులు అంజి, వంతల చంటిబాబు, కొర్ర బాబి,కంకిపాటి నారాయణ,షేక్ మజీద్,అలాగే, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, వాలంటీర్ సంఘాల నాయకులు, వైసీపీ పంచాయితీ నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల నేతలు మాట్లాడుతూ, "ఇది ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యం. ప్రజల వసతుల కోసం ప్రభుత్వ పథకాల అమలులో మరింత వేగం తీసుకొస్తాం," అని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జీకే వీధిలో శుభ్రమైన పారిశుద్ధ్య సదుపాయాల కోసం ఈ సులభ కాంప్లెక్స్ నిర్మాణం వినియోగదారులకు ఉపయోగపడుతుందన్న నమ్మకంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జీఎస్టీ పై ప్రభుత్వ కళాశాలలో అవగాహన



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్: 14:**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మంగళవారం మర్రిపాలెం మహిళ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. కె. సుధమార్గదర్శకత్వంలోనిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. చిట్టబ్బాయి మాట్లాడుతూ... జిఎస్టి 2.0యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియజేశారు, అది దేశ అభివృద్ధికి మరియు పారదర్శక పన్ను వ్యవస్థ ద్వారా వినియోగదారుల ఆదా సాధనానికి ఎలా దోహదపడుతుందో వివరించడం జరుగింది. జీఎస్టీ యొక్క ప్రయోజనాలు, నిజమైన బిల్లులను గుర్తించే విధానం, పన్నులను నిజాయితీగా చెల్లించాల్సిన అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం 12 వార్షికోత్సవ వేడుకలు



**గాజువాక : పెన్ పవర్ ,అక్టోబర్ 14** జీవీఎంసీ 75 వ వార్డు కండిపిల్లి వారి వీధిలో కొలువుతీరిన శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం 12 వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచామృత సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకములు నిర్వహించి అమ్మవారిని సుందర వందనంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, అరుణ థియేటర్ ప్రొప్రైటర్ తిప్పల నితీష్ రెడ్డి పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు.ఈ సందర్భంగా దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ కండిపిల్లి వారి వీధి ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉన్నాయని నేటికీ ఆలయం నిర్మించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు కమిటీ సభ్యులు ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు వారన్నారు. అనంతరం అన్న సమారాధన వితరణ వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ,ఈశ్వర్ శర్మ, పూజా అర్థము చండి హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దుర్యోధన లక్ష్మి, లావణ్య,వాసంశెట్టి వెంకటేశ్వరరావు,పాటోజీ త్రినాధరావు, సిహెచ్ తమ్మాయిరెడ్డి,కడవల రమణ, కండిపిల్లివెంకటరమణ,సప్పరాంబాబు,కండిపిల్లి సత్యనారాయణ,కండిపిల్లి జోగారావు,బసరమాని శంకర్రావు, మాలకొండయ్య చౌదరి, ,కండిపిల్లి అప్పారావు,కరిట్ల శివ,,కండిపిల్లి రమణ, నాగల అప్పారావు, కండిపిల్లి సురేష్,కండిపిల్లి గురుమూర్తి,కండిపిల్లి సత్యారావు,మణికంఠ, తదితర గ్రామ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలగలపాలెంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్



**కొయ్యరు, పెన్ పవర్ అక్టోబర్ :14:**మండలంలోని వెలగలపాలెం పంచాయితీలో మంగళవారం ఎంపీడీవో బాలమురళీకృష్ణ , విశాఖపట్నం జిఎస్టి అధికారి నేతృత్వంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పంచాయతీలో ఉన్న అన్ని గ్రామ ప్రజలకు జీఎస్టీ గురించి వివరించి, ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఎంపీడీవో బాలమురళీకృష్ణ పంచాయతీలో ఉన్న తాగునీరు, తదితర సమస్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలగల పాలెం సర్పంచ్ రత్నకుమారి, సూపర్ సర్పంచ్ సత్యనారాయణ, వార్డు మెంబర్లు, పంచాయితీ కార్యదర్శి, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వాడ భూ సర్వే పై వస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తవం.



- అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తానని హామీ
- ఇచ్చిన పద్మనాభం తాసిల్దార్ కే ఆనందరావు.

**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 14 :**స్థానిక మండలం కొవ్వాడ గ్రామంలో జరుగుతు న్న భూ సర్వేలో అవకతవకలు, అవినీతి జరు గుతుందని వస్తున్న కథనాలన్నీ అవాస్తవమేనని అవి మాత్రం కేవలం ఆరోపణలని కే ఆనంద్రా వు మంగళవారం నిర్వహించిన స్థానిక విలేకరులు సమావేశంలో అన్నారు. కొవ్వాడ గ్రామంలో భూ సర్వే నిష్పక్షపాతంగా జరుగుతుందని అర్హులైన ప్రతి పేద రైతుకి అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. వారి వద్ద ఏమైనా ధ్రువపత్రాలు ఉంటే వాటిని పరిశీలించి వారికి ప్రభుత్వం అందించే ప్రతిఫలం తప్పనిసరిగా దక్కుతుందని అన్నా రు. కొంతమంది ఏరుకోరి, పనికట్టుకుని మరి దీనిపై అవినీతి జరుగుతుందని, తప్పుడు కథ నాలు సృష్టిస్తున్నారు. అలాంటివన్నీ తప్పుడు ఆరోపణలే అని కొట్టిపారేశారు. ఇప్పటికైనా ఏ రైతుకైనా అన్యాయం జరిగితే కార్యాలయానికి వచ్చి తప్పులు ఏమైనా ఉంటే చూసి వాటిపై సమగ్ర దర్యాప్తు చేస్తామని వారికి న్యాయం చేయడానికి సిద్ధమని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల డిటి శ్రీనివాసరావు మరియు ఆర్ఐ శ్యామల సిబ్బంది పాల్గొన్నారు..

# సీలేరు పంప్‌స్టోరేజ్ ప్రాజెక్ట్ రద్దు చేయాలనే తీర్మానం




**మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 14 :** అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలంలో సీలేరు ప్రతిపాదిత పంప్‌స్టోరేజ్ ప్రాజెక్టను రద్దు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం జరిగిన సమావేశానికి ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిబాబు మాట్లాడుతూ, "పంప్‌స్టోరేజ్ ప్రాజెక్ట్ వల్ల స్థానికులకు తీవ్రమైన నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రజల జీవనాధారాలను భంగపెట్టి అభివృద్ధి కొనసాగించడం సరైనది కాదు," అని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు సభ్యుల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో, ప్రాజెక్టను రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయబడింది. అలాగే, జాతీయ రహదారి నిర్మాణం వల్ల నష్టపోయిన కాఫీ రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి అని ఎంపీపీ బోయిన కుమారి కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను సంబంధిత శాఖలు పరిష్కరించాలన్న సూచనలు సమావేశంలో తీసుకొచ్చారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి బాలసుందర బాబు, ఎంపీడీవో రమణబాబు, తహసీల్దార్ అన్నజీరావు,ఏడబ్ల్యుఓ వినాయకరావు, హౌసింగ్ ఎఈ లక్ష్మీ విమల, ఏపీవో రాంప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## విశాఖ అభివృద్ధిని ఓర్చుకోలేక వైసీపీ దుష్ప్రచారం: గండి బాబ్జి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14:** రాష్ట్రంలో అభివృద్ధి పథంలో విశాఖ దూసుకెళ్తు న్న వేళ, వైసీపీ నేతలు అసహనంతో దుష్ప్ర చారం చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత విశాఖకు ఐటీ దిగ్గజ సంస్థలు వరుసగా వస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ సీఫీ డేటా సెంటర్ శంకుస్థాపన చేయడం విశాఖ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల దిశగా తీసుకె ళ్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు విశాఖలో అనుకూల వాతావరణం ఉండటంతో అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంటే వైసీపీ నేతలు తట్టుకోలేక అబద్ధ ప్రచారం చేస్తున్నారని గండి బాబ్జి విమర్శించారు.

చంద్రబాబుకు చెడ్డపేరు తెచ్చే ఉద్దేశ్యంతో కల్తీ మద్యం తయారీకి వైసీపీ పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమను కూడా విశాఖకు తీసుకురాలేదని, ఇప్పుడు మాత్రం అభివృద్ధి చర్చలో అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

మూడు రాజధానుల పేరుతో నాటకం ఆడిన జగన్ ప్రభుత్వం రుషికొండలో ప్రజా ధనం వృథా చేసి ప్యాలెస్‌లను కట్టించిందని విమర్శించారు. ఆ భవనాలను ఎలా వినియోగించాలో ఇప్పటికీ అర్థం కావడం లేదని అన్నారు.

రానున్న ఏడాదిలో విశాఖలో లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించబోతున్నామని గండి బాబ్జి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రతి నెల మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు సమయానికి అందుతున్నా యని, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తు న్నామని తెలిపారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబ డులను వైసీపీ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోం దని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గండి బాబ్జి హెచ్చరించారు. విశాఖ త్వరలో ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందబోతోం దని చెప్పారు.

టీడీఆర్‌ల దుర్వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, అక్రమ టీడీఆర్‌లను రద్దు చేస్తుందని గండి బాబ్జి స్పష్టం చేశారు.

## కొవ్వాడ గ్రామ పంచాయతీలో జిల్లా అధికారుల ఆకస్మిక పర్యటన



**పద్మనాభం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పి. నారాయణ మూర్తి అక్టోబర్ 14 న కోవ్వా డ గ్రామ పంచాయతీలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ పర్యటనలో గ్రామంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ, "చెత్త నుంచి సంపద" కేంద్రాల నిర్వ హణ, వాటర్ ట్యాంకుల శుభ్రత మరియు క్లోరినేషన్ తదితర అంశాలను పరిశీలించారు. గ్రామంలోని పర్యావరణ పరిశుభ్రతపై అధికారు లతో సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డివిజినల్ అభివృద్ధి అధికారి నిర్మలాదేవి, మండల అభివృద్ధి అధికారి కె. రూపేష్, డిప్యూటీ ఎంపీడీవో కె. రమేష్ నా యుడు గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన సి.ఐ ని మర్యాదపూర్వకంగా కలసిన వైసిపి నేతలు...!



**కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ బాబు**

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ : 14** మంగళవారం మంగళవారంనూతనంగా నియమింపబడ్డ సి. ఐ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. తదుపరి మండలంలో పలు విషయాలుపై సర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, సర్పంచులు రీముల శ్రీను, కోడా రాజబాబు, కుశల,నాగేంద్ర,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో జాతీయ ఇన్నొవేషన్ దినోత్సవం




**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 14** జాతీయ ఇన్నొవేషన్ దినోత్సవాన్నిపురస్కరించుకుని, విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్వయం నియంత్రిత మరియు విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ, విశాఖపట్నం సంయుక్తంగా ఉద్యమిత్వం మరియు నావీన్యతపై ప్రేరణాత్మక సమావేశంను విజ్ఞాన్ సెంటర్ ఫర్ ఇన్నొవేషన్స్ అండ్ స్టార్టప్స్ ఆధ్వర్యంలో నిర్వహించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదులోని నానోసేనా సంస్థకు చెందిన ప్రముఖ ఉద్దమీ, సీనియర్ బిజినెస్ లీడర్ మరియు మార్గదర్శకుడు రవి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. భారతదేశంపై గ్లోబల్ ఎంట్రప్రెన్యూర్స్ ప్రభావం మరియు భారత స్టార్టప్ గణాంకాలు అనే థీమ్‌పై ఆయన ప్రసంగించారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పరిపాటిపై విలువైన అంశాలను ఆయన పంచుకున్నారు. విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని, స్టార్టప్‌లను ప్రారంభించేందుకు ప్రేరణ పొందాలని ఆయన ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు మరియు డాక్టర్ హిమ శేఖర్ డిగ్రీ కాలేజ్, అనకాపల్లి నుండి 10 మంది అధ్యాపకులు సైతం చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వి ఐ ఐ టి మరియు వి ఐ పి టి ల ఇనిస్టిట్యూషన్స్ ఇన్నొవేషన్ కౌన్సిల్ సమన్వయకర్తలు సంయుక్తంగా సమన్వయం చేశారు.

విజ్ఞాన్ సెంటర్ ఫర్ ఇన్నొవేషన్స్ అండ్ స్టార్టప్స్ అధిపతి డాక్టర్ ఎ. సంపత్ దక్షిణమూర్తి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. భారతదేశంలో ఉద్యమిత్వ అభివృద్ధికి నావీన్యత మరియు సృజనాత్మకత ఎంత ముఖ్యమో ఆయన హైలైట్ చేశారు.

వి వి ఐ ఐ టి ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకర్ మరియు వి ఐ పి టి ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసరావు ఈ ఉత్సాహభరితమైన సంఘటనను విజయవంతంగా నిర్వహించిన ఇరు సంస్థల సమిష్టి కృషిని ప్రశంసిస్తూ, సమన్వయకర్తలు మరియు పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## తురకపాలెం మృతులకు 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి




- విదసం డిమాండ్
- తిరుపతిలో 25 లక్షలు.తురకపాలెంలో 5 లక్షలా?
- ఇది స్పష్టమైన వివక్ష బూసి వెంకటరావు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** గుంటూరు జిల్లా తురకపాలెంలో కల్తీ తాగు నీటితో నెలల క్రితం సంభవించిన వింత వ్యాధి మరణాలకు ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, నష్టపరిహారంలో వివక్షపై "విదసం" విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు అన్నారు తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల చొప్పున చెల్లిస్తే, తురకపాలెం దళిత మృతుల కుటుంబాలకు కేవలం 5 లక్షలే ఇవ్వ డం తీవ్ర అన్యాయం. ప్రభుత్వం ఈ వివక్షను వెంటనే సరిదిద్దాలి. తురకపాలెం మృతుల కుటుంబాలకు కూడా 25 లక్షల చొప్పున నష్టప రిహారం ఇవ్వాలి" అని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ అంబేద్కర్ భవన్‌లో మంగళ వారం జరిగిన పత్రికా సమావేశంలో వెంకటరా వు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తురక పాలెంలో వింత వ్యాధి ప్రబలింది. ఈ వ్యాధి కారణంగా 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి నా, ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునేం దుకు కేవలం 5 లక్షల చెక్కులు మాత్రమే పంపి ణీ చేసింది. ఇది మానవత్వానికి అవమానం అని విమర్శించారు.

అదే విధంగా తిరుపతి తొక్కిసలాట బాధితు లకు 25 లక్షలు, అన్నమయ్య జిల్లాలో ఏనుగు ల దాడి మృతుల కుటుంబాలకు 10 లక్షలు ఇచ్చిన ప్రభుత్వం, తురకపాలెం దళిత మృతు లకు మాత్రం 5 లక్షలకే పరిమితం కావడం స్పష్టమైన జాతి వివక్ష అని ఆరోపించారు.

తాగునీటిలో ఇ-కోలి, మెలియో డయాసిస్ వంటి ప్రమాదకర బాక్టీరియా కారణంగా ఈ మరణాలు చోటు చేసుకున్నాయని, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్లే జరిగిందని వెంకటరావు అన్నారు. ఈ ఘటనపై హైకోర్టు న్యాయమూర్తి ద్వారా న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు ఉద్యోగాలు, గృహవసతి, విద్యా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే ఆంజనేయులు దళిత సంఘాలపై చేసిన వ్యాఖ్యలు దారుణమని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. "దళితుడైన ఎమ్మెల్యే దళితులను అవమానిస్తే, ఇతరులు జాతిని ఎగతాళి చేయరా అని ప్రశ్నించారు.

ఈ సమావేశానికి జాజి ఓంకార్ అధ్యక్షత వహించారు. బూల భాస్కరరావు, గుడివాడ ప్రసాద్, యు.ఎస్. రాజు, సి.హెచ్. దాలయ్య, కస్తూరి వెంకటరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం

**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఉన్నతాధికారుల మరియు గౌరవ డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకు, పాడేరు ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటోంది పాడేరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆధారి ఒక ప్రకటన విడుదల చేస్తూ, స్టేషన్ పరిధిలోని 9 మద్యం దుకాణాలపై (వైన్ షాపులు) నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజువారీ తనిఖీల్లో ఇప్పటివరకు ఎటువంటి ఉల్లంఘనలు కానరాలేదని ఆయన స్పష్టం చేశారు.

గత అక్టోబర్ 2024 నుండి పాడేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ 63 బెల్టు కేసుల 63 మంది ని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 96.56 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా, వైన్ షాపుల్లో జరుగుతున్న విక్రయాలపై అప్రమత్తంగా ఉండి, ఇప్పటివరకు 100 సార్లు నమూనాలను తీసినట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు, ముఖ్యంగా బెల్టు షాపుల నిర్వహణపై దాడులు మరింత ఉధృతం చేస్తామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. మద్యం దుకాణాల్లో ఎటువంటి ఉల్లంఘనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. అక్రమ బెల్ట్ షాపులకు సంబంధించిన సమాచారం ఎవరి వద్ద ఉన్నా, వెంటనే పాడేరు ఎక్సైజ్ స్టేషన్ నకు తెలియజేయాలని ఇన్స్పెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జీవీఎంసీ 91వ వార్డులో ప్రభుత్వ విప్ గణబాబు పర్యటన




**ప్రజల ఫిర్యాదులపై అధికారులు అప్రమత్తం**

**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** జీవీఎంసీ 91వ వార్డు, జయప్రకాశ్ నగర్‌లో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మంగళవారం పర్యటించారు. ప్రజలతో నేరుగా ముఖాముఖి అవుతూ, వారితో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు, అభివృద్ధిలో ఉన్న లోపాలు, డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులు గణబాబుకి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా గణబాబు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులన్నింటినీ నోట్ చేస్తూ, వెంటనే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఉండకూడదని, ప్రతి ఫిర్యాదుకూ పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత అధికారులదేనని హెచ్చరించారు. ఈ పర్యటనలో జోన్ 8 కమిషనర్ శంకరరావు, టీడీపీ నాయకులు యలమంచిలి ప్రసాద్, ఏఈ వెంకటలక్ష్మీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారంతా స్థానిక ప్రజలను కలుసుకుని, సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్‌ను ప్రత్యక్షంగా కలసే అవకాశాన్ని పొందిన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యలు ప్రత్యక్షంగా విని స్పందించిన గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. చాలాకాలంగా ఎదురవుతున్న డ్రైనేజ్ సమస్య, రోడ్డు మరమ్మత్తులు, వీధి లైట్ల సమస్యలపై అధికారులు స్పందిస్తారన్న నమ్మకం వ్యక్తం చేశారు.

# విశాఖను ప్రపంచ డేటా హబ్‌గా మార్చే అడుగు



★ గూగుల్ భారీ డేటా సెంటర్ ఒప్పందం రాష్ట్రానికి మైలురాయి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 14** :దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడానికి ఒప్పం దం కుదిరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆనం దం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మంగళవా రం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లా డుతూ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పా టుకు కుదిరిన ఒప్పందం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ చూపనుంది. ఇది రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టే చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవనున్న ఈ మెగా ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నం దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా, ఏఐ సిటిగా రూపాం తరం చెందనుందని మంత్రి వివరించారు. సముద్ర గర్భ కేబులింగ్ వ్యవస్థ ద్వారా విశాఖ నుంచి విదేశీ నెట్‌వర్క్‌లకు ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని చెప్పారు.

ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమా రు 1.88 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ కృషి, దూరదృష్టి ఫలితమే ఈ మహత్తర ఒప్పందం అని ఆయన అన్నారు.

రాష్ట్ర అభివృద్ధిపైన నమ్మకంతోనే గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని, విశాఖలో పెట్టుబడుల వరద రానుందని డా. స్వామి పేర్కొన్నారు. అంతర్జాతీ య ప్రమాణాలతో విశాఖలో ఏర్పాటవుతున్న ఈ గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. విశాఖ ప్రజల తరపున ఈ ప్రాజెక్టు సాధనలో కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, మంత్రి లోకేష్ కి, అలాగే సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## గోపాలపట్నం వర్తక సంఘం అధ్యక్షుడు దాడి అప్పారావు మృతి



**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 14 :** గోపాలపట్నం వర్తక సంఘం అధ్యక్షుడు దాడి అప్పారావు (76) మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యంతో హైద్రాబాదు హెల్త్ సిటీ ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చేరినప్పటికీ చికిత్స ఫలించలేదు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సామాజిక సేవా రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన అప్పారావు, గోపాలపట్నం వర్తక సంఘం అధ్యక్షుడిగా గణనీయ సేవలందించారు. అలాగే కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షునిగా సుమారు 25 సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అల్లు భానుమతి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్‌గా ఉన్న సమయంలో అప్పారావు ఆ బ్యాంకు పాలకవర్గ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. తెలుగుదేశం పార్టీలో గోపాలపట్నం ప్రాంతంలో ఆయన విశేషంగా క్రియాశీలకంగా పాల్గొంటూ, స్థానిక ప్రజలలో ప్రాచుర్యం పొందారు. ఆయన అంత్యక్రియలు బుధవారం గోపాలపట్నంలో నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పశ్చిమ ప్రజలతో ఎమ్మెల్యే గణబాబు

సదరన్ సర్టిఫికెట్ కలిగిన లంక పాపారావుకు ప్రత్యేక సైకిల్ అందజేత





**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 14:** విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ గణబాబు ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో మరో అడుగు ముందుకు వేశారు. ఇటీవల జరిగిన ఇంటింటి పర్యటనలో ఆయన 91వ వార్డు, లక్ష్మీనగర్ ప్రాంతంలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు నేరుగా విన్నారు. ఈ పర్యటన సందర్భంగా, స్థానిక నివాసి లంక పాపారావు (49) సమస్యను ఎమ్మెల్యే ప్రత్యేకంగా గమనించారు. ఆయనకు సదరన్ సర్టిఫికెట్ ఉన్నదని గుర్తించబడింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే "మీకు అవసరమైన సైకిల్‌ను అందజేస్తానని అక్కడే హామీ ఇచ్చారు. ఈ రోజు ఆ హామీని నెరవేరుస్తూ, విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లంక పాపారావుకు స్వయంగా సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇది నాకు ఉద్యోగానికి వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, భావోద్వేగంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. వారిలో కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్, కొల్లి అప్పారావు, దాడి సురేష్, పట్నాల అరుణ్ కుమార్, కవిత, మజ్జురి శ్రీనివాసరావు, అలజంగి శ్రీను, హేమంత్ వర్మ లాంటి నాయకులు ప్రముఖంగా ఉన్నారు.

ప్రజల సేవే ధ్యేయంగా పని చేస్తున్న గణబాబు ఈ చర్యకు పలువురు స్థానికులు అభినందనలు తెలిపారు.

## కల్తీ మద్యం ప్రధాన సూత్ర దారి వై.ఎస్. జగన్ పాత్రధారి జోగి రమేష్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ,67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస రావు డిమాండ్..



**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 14**
కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ తదర్వా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలలో అస్థిర పాలు చేయాలని కుట్రలు పన్నిన పులివెందుల యం యల్ ఏ జగన్ మోహన్ రెడ్డి పైన ఆయన చెంచా పాత్రధారి జోగి రమేష్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు 67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాజువాక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పలువురి టీ డి పి నాయకులు సమావేశమై వై.సి.పి చేస్తున్న కుట్రలు కుంతత్రాలు నీచమైన రాజకీయాలు ఎండగట్టాలని తీర్మానించారు.. రాజకీయాలలో కొనసాగే నైతిక అర్హత జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో వైస్సార్సీపీ పార్టీ కోల్పోయింది అని అన్నారు...

ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షుడు తమిరి శివప్రసాద్ రావు , వార్డ్ అధ్యక్షుడు సింగూరు అనంత్, అక్కిన లక్ష్మణరావు, గాజువాక నియోజకవర్గ టీడీపీ ప్రతినిధులు బొడ్డ వెంకటరమణ,దొడ్డి సత్యరావు, బైపిల్లి గాంధీ,సింగంపల్లి దేవుడు, గుర్రం నూకరాజు, మాతా సంతోషి, రాష్ట్ర అగ్నికులక్షత్రియ డైరెక్టర్ అంగ కృష్ణ, టీడీపీ బి.సి. నాయకులు పోతిన వెంకటేశ్వర రావు, అజయ్ చౌదరి, పచ్చికూర్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు..

## సమాజంలో అంకితభావంతో పని చేస్తాం హుకుంపేట మండల గిరిజన విలేకరులు

సమాజ సేవకు మేము సైతం హుకుంపేట గిరిజన పాత్రికేయులు





**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 14**
సమాజ సేవలో భాగంగా హుకుంపేట మండలంలోని మఠం పంచాయతీ అనాధాశ్రమంలో 80 మంది విద్యార్థులతో పాటు సిబ్బందికి మొత్తం 90 ప్లాస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో హుకుంపేట గిరిజన పాత్రికేయులు కార్యక్రమం చేపట్టారు.

డివిజన్ అధ్యక్షుడు పి. సూర్యరావు మాట్లాడుతూ సమాజ సేవలో గిరిజన విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి వస్తుంది చలికాలం కాబట్టి పిల్లల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్లాస్కులు పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థులు శీతాకాలంలో వేడి నీళ్లు తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుంది. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు,అని ఆయన విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు.

తదనంతరం జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ జన్మదిన వేడుకలను కూడా ఆశ్రమంలో టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు , డివిజన్ ట్రెజరర్ సునీల్, డివిజన్ ఉపాధ్యక్షులు హుకుంపేట మండల అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి గంగాధర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ పండు, గౌరవ అధ్యక్షులు గణేష్, అఖిల్ సభ్యులు శ్రీను, టిడిపి నాయకులు బాకూరు సర్పంచ్ వెంకటరమణరాజు, శశిభూషణ నాయుడు, మాజీ సర్పంచ్ కామేశ్వరరావు, ఎంపీటీసీ కొమ్మరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, పత్రికేయులు చప్పాలి శంకర్ రావు కనుక, వెంకట్, అప్పలకొండ, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా






**కోటి సంతకాల ఉద్యమం ప్రారంభం**

**జగన్ మాట కోసం కృషి చేద్దాం చిన్న శ్రీను**

**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 14** :ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంను విజయవంతం చేయాలని భీమిలి వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను పిలుపునిచ్చారు.

పద్మనాభం మండలంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. జగన్ మాట కోసం మనమందరం కృషి చేయాలి. ప్రజా వైద్యాన్ని కాపాడడం మన బాధ్యత అని చిన్న శ్రీను పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వం ప్రజా వైద్య విధానాలను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 86,87 వార్డ్ లకు మంచినిటి సమస్య పరిస్కారం

సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**కూర్మన్నపాలెం : పెన్ పవర్ ,అక్టోబర్ 14**
మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో 12యం ఎల్ డి ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద డి ఈ శ్రీనివాసరావు ఏ ఈ కేదార్నాథ్ తో సమావేశం ఎర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ పాల్గొన్నారు . జీవీయంసి 86,87 వార్డ్ కి గతంలో మంచినిరు సరఫరా ఒకే పైపలైన్ ద్వారా నీరు సరఫరా చేయడం జరిగేదని ఇప్పుడు రెండు వార్డులకు వేరు వేరుగా చెరో మూడు మోటర్లు అమర్చి ఏ వార్డుకి అవార్డుకి వేరు వేరు చేయుటకు సుమారు పది లక్షల రూపాయలు వెచ్చించడం జరిగిందని అమర్చిన మోటార్లతో నీటి సరఫరా చేయడం జరుగుతుందని 87వ వార్డ్ కి గతంలో కేటాయించిన సమయాల్లోని మంచినీటి సరఫరా జరుగుతుందని బోండా అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, రాజన్ రాజు, బొట్టా ప్రకాష్, కనకసత్యం,జాన్ రమేష్,సునీల్, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు పరమానందం, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, సింహాద్రి, వెంకటేష్,సారిపల్లి రాజు,జీవీఎంసీ వాటర్ ప్లాంట్ ఔట్ సోర్సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌తో విశాఖ కొత్త దశలోకి

కలెక్టర్ హరేందిర ప్రసాద్



**విశాఖ దక్షిణం పెన్ పవర్, అక్టోబర్ 14 :** గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖ రూపురే ఖలు పూర్తిగా మారిపోతాయి అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ పేర్కొన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం తర్వాత విశాఖలో ఏర్పడబోయే మార్పులపై ఆయన విలేకరుల ప్రశ్నలకు సమా ధానం ఇచ్చారు.విశాఖ దక్షిణ భారతదేశ ఐటీ రాజధాని దిశగా కలెక్టర్ మాట్లాడుతూ, మైక్రో సాఫ్ట్ రాకతో హైదరాబాద్ అభివృద్ధి చెందిన విధంగానే, గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖపట్నం కూడా ఆర్థిక, సాంకేతిక రంగాల్లో గణనీయంగా అభివృద్ధి చెందుతుందని తెలి పారు. ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్‌గా నిలిచే ఈ ప్రాజెక్టు కోసం గూగుల్ సుమారు రూ 85,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టబోతుందని చెప్పారు. దీని ద్వారా యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని ఆయన అన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టుకు 50 నిమిషాల్లో చేరే మార్గం విశాఖను భవిష్యత్ మెట్రో నగరంగా తీర్చిదిద్దే క్రమంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నగరాన్ని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో కలిపే 15 మాస్టర్ ప్లాన్ రోడ్లలో ఏడు రోడ్లకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. 2026 ఏప్రిల్%-%మే నాటికి అన్ని రోడ్లు పూర్తి చేయడమే లక్ష్యమని తెలిపారు.

నీటి వనరుల విస్తరణ 23 టీఎంసీల ప్రణాళిక

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా 23 టీఎంసీల నీటిని విశాఖకు తీసుకురావడానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఉన్న 526 చెరువులు, నీటి కుంటల్లో 24 చెరువులను ఎన్‌ఆర్‌ఈజీఎస్, సీఎస్‌ఆర్ నిధులతో ఆధునికీకరించే ప్రణాళిక సిద్ధమైందన్నారు.సిఫీ, ఇతర కంపెనీలతో వేగవంతమైన పురోగతి ఇటీవల సిఫీ టెక్నాల జీస్ కూడా విశాఖలో తమ యూనిట్ స్థాపనకు భూమిపూజ చేసినట్లు గుర్తు చేశారు. ఐటీ శాఖ మంత్రి జిల్లాలో సమీక్ష నిర్వహించిన సంద ర్భంగా ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి, ఐటీ పార్కుల స్థాపన, ల్యాండ్ బ్యాంకు గుర్తింపు వంటి అంశాలపై చర్చించామని తెలిపారు.

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విశాఖను స్మార్ట్ ఐటీ సిటీగా మార్చే దిశగా మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతోంది,

## సమాజ సేవా కార్యక్రమంలో ముందడుగు(హుకుంపేట )గిరిజన పాత్రికేయులు

అనాథాశ్రమంలో 80 మంది విద్యార్థులకు ప్లాస్కులు పంపిణీ.



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 14:**సమాజ సేవలో భాగంగా హుకుంపేట మండలంలోని మఠం పంచాయతీ అనాథాశ్రమంలో 80 మంది విద్యార్థులతో పాటు సిబ్బందికి మొత్తం 90 ప్లాస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో హుకుంపేట గిరిజన పాత్రికేయులు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పి. సూర్యరావు మాట్లాడుతూ సమాజ సేవలో గిరిజన విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారు అన్నారు. ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి పిల్లల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్లాస్కులు పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థులు శీతాకాలంలో వేడి నీళ్లు తాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుంది. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు,అని ఆయన విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తదనంతరం జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ జన్మదిన వేడుకలను కూడా ఆశ్రమంలో టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు , డివిజన్ ట్రెజరర్ సునీల్, డివిజన్ ఉపాధ్యక్షులు హుకుంపేట మండల అధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి గంగాధర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ట్రెజరర్ పండు, గౌరవ అధ్యక్షులు గణేష్, అఖిల్ సభ్యులు శ్రీను, టిడిపి నాయకులు బాకూరు సర్పంచ్ వెంకటరమణరాజు, శశిభూషణ నాయుడు, మాజీ సర్పంచ్ కామేశ్వరరావు, ఎంపీటీసీ కొమ్మరమ్మ, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం.






**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 14:**పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి %ఆ% గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో ఈరోజు కళాశాలలో " సిపిఆర్ పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వలిమి చిట్టిబ్బాయి గారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టిబ్బాయి గారు మాట్లాడుతూ యువతీ యువకులు సిపిఆర్ పై అవగాహన పెంచుకొని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డాక్టర్ సతీష్ గారు మాట్లాడుతూ సిపిఆర్ అనేది ఒక ప్రామాణిక మార్గదర్శకం. అత్యవసర పరిస్థితులలో ఒక వ్యక్తి స్పృహ కోల్పోయినప్పుడు, శ్వాస తీసుకోవడం ఆగిపోయినప్పుడు, లేదా గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ఇది ఒక ప్రాణాన్ని కాపాడే పద్ధతి అని తెలియజేశారు. డాక్టర్ ఉషా గారు మాట్లాడుతూ సిపిఆర్ ఎలా చేయాలి... వాటి దశల గురించి వివరిస్తూ.. పరిసరాలు సురక్షితంగా ఉండాలని, రోగి స్పృహలో ఉన్నాడో లేదో తెలుసుకోవాలి, సహాయం కోసం పిలవాలి, శ్వాసను తెలుసుకోవాలి, చాతి కుదింపులు చేయాలి, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది, గవర్నమెంట్ మెడికల్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కిడారి జన్మదిన వేడుకలు మొదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, రోగులకు పాలు రొట్టెలు పంపిణీ, మహిళలకు చీరలు పంపిణీ, అమ్మ వారి ఆలయంలో అన్నదానం.





**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 14:**అల్లూరి జిల్లా కేంద్రం లో జీసీసీ ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మొదకొండమ్మ అమ్మవారి టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు ఆధ్వర్యంలో ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించరు శ్రావణ్ కుమార్ గారు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండి ఉన్నత స్థాయిలో వెళ్ళాలని కోరుతూ ప్రత్యేక పూజలు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ జీసీసీ ఛైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేసి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళలతో కేక్ కట్ చేసిన అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మొదకొండమ్మ ఆలయంలో శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ శ్రావణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేదవారికి అన్నదానం చేయడం మహిళలకు చీరలు పంపిణీ చెయ్యడం పలు సేవా కార్యక్రమాలు చెయ్యడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని భవిష్యత్ లో మరెన్నో పుట్టిన రోజు జరుపుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపీపీ వర్తన పిన్నయ్య దొర, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంబిడి జ్ఞాన్ ప్రకాష్, ఎంపీటీసీ కొమ్మ రామ సర్పంచులు లకే పార్వతమ్మ, పాలసీ సాశి భూషణ్, తామర్ల సత్యనారాయణ, బిజెపి నాయకులు సళ్ల రామకృష్ణ, పెనుమాక రవి, కుడుమల వెంకటరమణ, సర్భ వేమన్న, మహిళా టిడిపి నాయకులు శిరగం సూర్యకాంతం, డిపాల కుమారి, సుబ్బలక్ష్మి, మహేశ్వరి, మణి, వరలక్ష్మి, టిడిపి నాయకులు రబ్బీ రాము, బుజ్జి, సాగర సుబ్బారావు, బుక్క జగదీష్, చప్పాలి శంకర్, తిరుపతి, వెంకటేష్, రామలింగం, ఉబ్బేటి శివ సాగర్,గడుతుల మురళి, శోభన్, దేవరాజు,అశోక్, జాన్, రవి, కోటి తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో భారీ అన్నసమారాధన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 14:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సీలేరు జలవిద్యుత్ కేంద్రం సమీపంలో ఉన్న వనదుర్గ అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం మోటారు అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతి యేటా దసరా నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నసమారాధన చేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా వేకువజామునే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారి దర్శనం, తీర్థప్రసాదాలు స్వీకరించుతో ఆధ్యాత్మికంగా నిండిన అనుభూతిని పొందారు. భక్తుల సౌకర్యం కోసం నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## పరుగు పందెంలో జీవన తన్యకు బంగారు పతకం.



**అరకులోయ పెన్ పవర్ 14:**విశాఖపట్నంలో నిర్వహించిన వైజాగ్ నేవి మారతాన్ 5కిలోమీటర్లు పరుగులు పందెంలో విజేతలుగా మొదటి స్థానంలో బంగారు పతకం సాదించిన అరకులోయ శారద నికేతన్ విద్యార్థులు.అల్లూరి జిల్లా అరకులోయ మండలం లిట్టిగూడ గ్రామం సాధారణ మధ్య తరగతి కుటుంబం తండ్రి కొర్ర బాబురావు వ్యవసాయ కూలీ చేసుకుంటూ శారద నీకేతన్ పాఠశాల 3వ తరగతి సి సెక్షన్ లో చదివిస్తున్నారు. అరకు చలి ఉత్సవ 5 కి రన్ మొదటి స్థానం, తలసీమ రన్ 5కి. రన్ లో 1మొదటి స్థానం, యూత్ పేస్ట్ మార్తన్ 5కి రన్ లో 2 వ స్థానం సాదించిన కొర్ర జీవన తన్య 8 సంవత్సరం వయస్సు సంపాదించుకుంది.విశాఖపట్నంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కిలోమీటర్లు రన్ వే మొదటి స్థానం సంపాదించిన జీవన తన్యకు శారద నీకేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవులు మాట్లాడుతూ ఇంత చిన్నవయస్సులో బంగారు పతకం సాధించి పాఠశాలకు పేరు తెచ్చిన జీవన తన్యకు గర్వంగా ఉందని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు పాఠశాల సిబ్బంది అందరు జీవన తన్య శుభాకాంక్షలు తెలియ జేస్తూ ఇలాంటి పతకాలు మరి ఎన్నో సాధించాలనికోరారు. ఈ కార్యక్రమం తండ్రి కొర్ర సుబ్బారావు, పాఠశాల సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.ద

## నిబంధనలు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవు.

ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్.



**అరకులోయ పెన్ పవర్ 14:**అరకులోయ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరముల కట్టడికి గట్టిగా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్స్పెక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంలో మద్యం బెల్ట్ దుకాణాలపై దాడి చేసి 28 కేసులు నమోదు చేసి అక్రమంగా మద్యం అమ్మిన 28 వ్యక్తులను అరెస్టు చేసి వారి దగ్గర నుండి 62.89 లీటర్ల మద్యంను స్వాధీనపర్చుకోవడమైందనీ, 03 ఒడిస్సా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులు నమోదు చేసి ముగ్గురుని అరెస్ట్ చేసి 17.12 లీటర్ల మద్యంను సీజు చేయడమైనదనీ వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నవోదయం 2.0 ప్రోగ్రాంలో భాగంగా 2025 సంవత్సర కాలంలో విస్తృత దాడులు చేసి నాటుసారా అక్రమ స్వేదనం, రవాణాపై ఉక్కు పాదం మోపి 104 కేసులు నమోదు చేసి, 1748 లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరచుకొని, 44450 లీటర్ల బెల్లపు పులుపును ధ్వంసం చేసి, 05 వాహనములును సీజ్ చేసి 80 మందిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడమైనదనీ వారు స్పష్టం చేశారు. లైసెన్స్ కలిగిన మద్యం షాపులలో తరచూ తనిఖీలు నిర్వహించి అనుమానిత మద్యం బాటిలను రసాయనిక విశ్లేషణ కొరకు శాంపిల్స్ తీసి రీజనల్ ఎక్సైజ్ లాబరేటరీ విశాఖపట్నంకు పంపించి వాటి నాణ్యతను ఎప్పటికప్పుడు ధ్రువీకరించుకోవడమైనదనీ, సరిహద్దుల నుండి అక్రమ మద్యం రాకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేయబడిందనీ, ఎవరైనా అక్రమ మద్యం అమ్మకాలకి, రవాణా లేదా తయారీకి పాల్పడినా నిబంధనలను అతిక్రమించినా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## జీకే వీది-గొందిపెల్లి రోడ్‌పై ప్రమాదకర పరిస్థితి

డీ.కొత్తూరు వద్ద రహదారి గండం -తాత్కాలిక పరిష్కారం చేపట్టిన గ్రామస్తులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 14:** అల్లూరి జిల్లా జీకే వీధి నుండి గొందిపెల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారిలో డీ.కొత్తూరు వద్ద వరదలు కారణంగా ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన జీకే వీధి ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో డీ.కొత్తూరు గ్రామస్తులతో చర్చించి, తాత్కాలికంగా పరిస్థితిని అదుపులోకి తేయాలని ఆయన ప్రోత్సహించారు. గ్రామస్తుల సహకారంతో రాళ్లు మరియు సిమెంట్ బస్తాలు వేసి తాత్కాలిక చర్యలు చేపట్టారు.అయితే, ఈ మార్గం రోడ్లు %ఆ% బిల్డింగ్స్ శాఖ పరిధిలోకి వస్తున్నప్పటికీ, ఇప్పటివరకు శాశ్వతంగా దాన్ని మరమ్మతు చేయడం జరగలేదని, ఇది ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గాన్ని ఉపయోగించే ఐదు గ్రామాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోందని ఉపసర్పంచ్ కొర్ర రాంబాబు తెలిపారు. "ఇలా నిర్లక్ష్యం చేస్తే మున్ముందు గరిష్ట ప్రమాదాలు సంభవించవచ్చు. ప్రభుత్వం తక్షణం స్పందించి శాశ్వత పరిష్కారం అందించాలి" అంటూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల సహకారంతో తాత్కాలికంగా సమస్యను అధిగమించినా, శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చొరవ అవసరమని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈనెల 15, 18 తేదీల్లో సీలేరు మన్యం అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్14:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సీలేరు గ్రామంలో కొలువై ఉన్న మన్యం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో 2025 మండల కాల దీక్షలు ఈ నెల 15, 18 తేదీల్లో ప్రారంభం కానున్నాయి అని ఆలయ అర్చకుడు దామోదర శర్మ తెలిపారు.ప్రతి ఏడాది శబరిమల యాత్రను ముందుగా మాలధారణతో ప్రారంభించే భక్తుల కోసం, ఈ సారి కూడా ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. సీలేరు పరిసర గ్రామాల భక్తులు మాలధారణ చేయాలనే ఆసక్తి ఉంటే, తమ వివరాలు ఆలయ అర్చకులకు ముందుగా తెలియజేయాలనీ ఆయన సూచించారు.మాలధారణ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, స్వామివారి భజనలు, దీక్షల ప్రారంభ సంబరాలు ఆలయంలో నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరుతోంది.

## ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు వ్యక్తుల అరెస్టు.

- ఎక్సైజ్ దాడుల్లో120 లీటర్ల నాటు సారాయి తో ఇద్దరు వ్యక్తులు అరెస్టు.
- రెండు ద్విచక్రవాహనాలను సీజ్.
- విచారణ జరిపి నాటు సారాయి అమ్మకాలపై దాడులు నిర్వహించి నిరోధిస్తాం.
- కురుపాం,ప్రొహిబిషన్ %ు% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు.



**గుమ్మలక్ష్మీపురం, కురుపాం అక్టోబర్ 14 పెన్ పవర్..**నవోదయం 2.0 కార్యక్రమం అమలు లో భాగంగా కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో కురుపాం ప్రొహిబిషన్%ు% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాటు సారాయి అమ్మకాలు నిరోధించే కార్యక్రమంలో భాగంగా దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జియ్యమవలస మండలం తాళ్ళుడుమ్మా మరియు అల్లువాడ గ్రామాలలో మంగళవారం నాడు ఉదయం దాడులు నిర్వహించగా 120 లీటర్లు నాటు సారాయీ ను వారి యొక్క ద్విచక్ర వాహనాలతో రవాణా చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారని ఆ ఇద్దరు వ్యక్తులు చినమేరంగి గ్రామానికి చెందిన వెలగాడ చందు,తండ్రి.ఆనందరావు, బొమ్మాళి నవీన్,తండ్రి.నాగరాజు గా గుర్తించామని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.
అలాగే అతడికి నాటు సారా సప్లయ్ చేసిన వారి కోసం తదుపరి విచారణ చేసి వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని,అరెస్టు చేసిన వీరిద్దరిని జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగిందని ఆయన అన్నారు.ఈ దాడులలో ఎస్సై.రాజశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నరు.

## దారపల్లిలో కుంగిన వంతెన - రాకపోకలకు తీవ్ర అంతరాయం

- భారి వాహనాలు రాకపోకలతో కుంగిన కల్వర్టు.
- ప్రభుత్వం తక్షణమే స్పందించి కల్వర్టు మరమ్మత్తులు చేపట్టాలి.
- వైస్ ఎంపీపీ - 1 పాటుబోయి సత్యనారాయణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.**మండలంలో గల కించాయిపుట్టు గ్రామపంచాయతీ, దారపల్లి గ్రామ సమీపంలో గల ప్రధాన కల్వర్టు పైనుండి టిప్పర్లు, భారీ లారీలు తరచుగా భారీ బరువుతో తిరగడం వల్ల కల్వర్టు కుంగి శిథిలమయ్యాయని మండల వైస్ ఎంపీపీ పాటు బోయిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ..దారపల్లి సమీపంలో గల రాములు గ్రామం పి ఆర్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై, బ్రిడ్జి కుంగిపోయిన విషయం రాములు గ్రామవాసులు పి మధు, బాలు, శుక్లల్, లొకినాథ్, వసంత్ సోమేశ్ లు తమ దృష్టికి తీసుకు వచ్చారని, ఘటన స్థలాని పరిశీలించినప్పుడు కల్వర్టు శిథిలమై ఉందన్నారు. కించాయిపుట్టు గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 10 గ్రామాల ప్రజలు ఈ రహదారిపై రాకపోకలు కొనసాగిస్తుంటారు అన్నారు. కల్వర్టు కుంగిపోవడంతో కనీసం ద్విచక్ర వాహనాలు కూడ రాకపోకలకు వీలులేని పరిస్థితి నెలకొందన్నారు. కుంగిన కల్వర్టు వద్ద యువకులతో శ్రమదానంతో గోతిలో రాళ్లు నింపి, ట్రాక్టర్ సహాయంతో మట్టిని పోసి తాత్కాలిక రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కుంగిపోయిన బ్రిడ్జిని సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మండల అభివృద్ధి శాఖ అధికారి, సచివాలయ సెక్రెటరీ, స్థానిక వీఆర్వో లు స్పందించి కల్వర్టు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రహదారి మీద దారపల్లి, ఇల్లేయ్ పాలెం, రాములు, గడ్డిబంధ, వర్సుగూమ్మి గ్రామాలతో పాటు లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో గల పలు గ్రామాల ప్రజలు కాలినడకన రాములు గ్రామంలో చేరి అక్కడ నుండి ప్రైవేటు వాహనాలతో మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తుంటారన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రిలో తరలించాలంటే డోలిలే శరణ్యమయ్యే అవకాశాలు ఏర్పడ్డాయని, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆ ప్రాంత ప్రజలతో మండల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయం ముట్టడికి వెనకాడబోమని వైస్ ఎంపీపీ సత్యనారాయణ హెచ్చరించారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

### 13 వ వార్డులో వినూత్న కార్యక్రమం పాల్గొన్న కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ





**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబరు 14:**సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జీవీఎంసీ 13 వ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద మధ్యతరగతి ప్రజలు మరింతగా అభివృద్ధి చెందాలనే నేపథ్యంలో కిరాణా సామాగ్రి,రోజువారి నిత్యవసరాలు,వాహనాలు, మందులు,గృహోపకరణాలపై భారీగా జీఎస్టీ ద్వారా 99% వస్తువులు మరియు సేవలన్ను పై జీఎస్టీ తగ్గించారన్నారు, జీఎస్టీ 2.0 ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు, అనంతరం జీఎస్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఆర్పీలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం.

- జలజీవన్ మిషన్ పథకంలో రూ.10 లక్షల నిధులు
- సర్పంచ్ పుష్పలత, కూటమి నాయకులు





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 14:-** చింతపల్లి పంచాయతీ గడపరాయి గ్రామంలో త్రాగు నీటి ట్యాంక్ నిర్మాణ పనులు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల జలజీవన్ మిషన్ పథకం కింద సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. ఈ పనులకు చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రోజురోజుకు జనాభా పెరుగుతున్న తరుణంలో ప్రాథమిక సౌకర్యాల విస్తరణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని తెలిపారు. 10 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత త్రాగునీటి ట్యాంక్ గ్రామ ప్రజల అవసరాలను తీర్చగలదని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ సర్పంచ్ పుష్పలత కృషి ఫలితంగా గ్రామానికి ఎంతో అవసరమైన త్రాగునీటి సదుపాయం లభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిముదు కృష్ణమూర్తి, అప్పారావు, నీటిపారుదల శాఖ జేఈ జి. స్వర్ణలత, వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, కూటమి నాయకులు రుత్తల సత్యనారాయణ, షేక్ కాసిం వల్లి, అశోక్, వైకాపా నాయకులు కృష్ణ, లోవరాజు, శ్రీను, గంగప్పపడాల్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ వార్డు పర్యావరణ కార్యదర్శుల కార్యవర్గ ఎన్నిక



**పెన్ పవర్ అక్టోబర్ 14:-**జీవీఎంసీ పరిధిలో పనిచేస్తున్న వార్డ్ పర్యావరణ కార్యదర్శులు ఎంవిపి కాలనీ గిరిజన భవన్ లో సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జీవీఎంసీ వార్డు పర్యావరణ కార్యదర్శుల అధ్యక్షులు బండారు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బోని.అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పార్థసారథి.లను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా వార్డు పర్యావరణ కార్యదర్శులు అనేక సమస్యలు తో బాధపడుతున్నారని వారియొక్క సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి వీలైనంత త్వరగా పరిష్కారం చేయుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం అని తెలియజేశారు.. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సెక్రెటరీలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఈసందర్భంగా నూతన కార్యవర్గానికి పలువురు సెక్రెటరీలు అభినందనలు తెలియజేశారు..

## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం.





- వర్షం పడితే ద్విచక్ర వాహనం కూడా వెళ్ళని పరిస్థితి.
- గిరిజన ప్రాంతం ప్రజల ప్రయాణానికి మోక్షం కలిగించండి.
- నాణ్యత లేని రోడ్డు ఎన్ని ఉన్న ప్రజలకు ఇబ్బందే.
- ఇంటికుప్పల రామకృష్ణారావు
- జిల్లా అధ్యక్షులు
- ట్రైబల్ రైట్స్ ఫోరం

**గుమ్మలక్ష్మీపురం,కురుపాం అక్టోబర్ 14. పెన్ పవర్.**అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అని తప్పించుకుంటున్న అధికారులు.ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికొప్పల రామకృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.కురుపాం మండలం మర్రిపల్లి పంచాయతీ లో గల గ్రామాలు.తోటగం,నేదుమనుగూడ.జోలుమాను గూడ మీదగా 10 గ్రామాలు ఉన్నాయి.2019 లో బీటీ రోడ్డు వేయడం జరిగినది. ఈరోజు ఆ రోడ్డు చూసుకుంటే చాలా అధ్వాన్నంగా తయారయ్యింది.దీనికి గల కారణం మా పైన ఉన్న గ్రామాలకు రహదారి పనులు జరిగేటప్పుడు ఈ రోడ్డుపై నుండే హెవీ లారీలు తిరగడం వల్ల పాడైపోయింది.ఈ విషయంపై సంబంధిత అధికారులను పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి పట్టించుకోకే దుస్థితి లేదు.ఈ రోడ్డు పరిస్థితి ఆయ గ్రామస్తులు వర్షం పడితే ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాయి. అత్యవసరమని తెగించి ముందుకు వెళ్తే మధ్యలో ఆగిపోవాల్సిందేనని వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని అత్యవసర సమయంలో గర్భిణీలను.ఎమర్జెన్సీ రోగులను ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ రహదారి వేసినట్టయితే సుమారుగా 10 గ్రామాల ప్రజలకు ప్రయాణానికి ఇబ్బంది కలగకుండా ఉంటుంది కనుక దయచేసి కలెక్టర్ గారు దీన్ని పై దృష్టి సారించి గిరిజన గ్రామాల రహదారులకు మోక్షం కలిగిస్తారని ఆయా గ్రామాల తరపున కోరుతున్నామన్నారు.

## స్వదేశీ వస్తువుల వినియోగం గుర్చి బైక్ ర్యాలీ

### మండల పరిపాలనాధికారి వి సూర్యనారాయణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.** స్వదేశీ వస్తువుల వినియోగం గుర్చి బైక్ ర్యాలీని నిర్వహించినట్లు ముంచంగిపుట్టు మండల పరిపాలన అధికారి వి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి, స్వదేశీ వస్తువుల వినియోగం గురించి బైక్ ర్యాలీ, ర్యాలీ రూపంలో, మానవహారం రూపంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కించయిపుట్టు పంచాయతీ కార్యదర్శి లక్కోజు సింహాచలం, వివిధ పంచాయతీ కార్యదర్శులు కించయిపుట్టు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు ఘన సన్మానం

## ముంచంగిపుట్టు మండల వైసిపి పార్టి శ్రేణులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 14.** ఇటీవల అరుకు నియోజకవర్గం వైసీపీ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎంపికైన అరకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణకు ముంచంగిపుట్టు మండల వైసిపి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులై మొదటిసారిగా ముంచంగిపుట్టు పర్యటించిన చెట్టి ఫాల్గుణకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబురావు, ఎంపిటిసి గణపతి, అర్జున్, మాజీ సర్పంచ్ జగన్నాథం. పార్టీ సీనియర్ నాయకులు జగబంధు, గాసిరం, గంపరాయి రామ్మూర్తి, తిరుపతి, సులేమాన్, దేవ, దాసు, పులి రాజు, సాధురం, రాంప్రసాద్, గౌరీ, హనుమంతు, పిత్ బస్, సోనియా, సత్యం, బాబురావు, భానుమూర్తి, మేస్త్రి యూనియన్ ప్రెసిడెంట్ రవి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 33వార్డులో భారీగా టీడీపీలో చేరికలు


## కండువాలు వేసి ఆహ్వానిస్తున్న సీతంరాజు సుధాకర్



**అల్లిపురం, పెన్ పవర్ అక్టోబరు 14** జీవీఎంసీ 33వార్డు పరిదిలో మంగళవారం వార్డు టీడీపీ అధ్యక్షుడు కర్రినీలకంఠం ఆధ్వర్యంలో 100మందికి పైగా వార్డు వైసీపీ కార్యకర్తలు,నాయకులు దక్షిణనియోజకవర్గం టీడీపీ సమన్వయ కర్త సీతంరాజు సుధాకర్ సమక్షంలో టీడీపీ తీర్ధం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ, కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరినవారందరికి అభినందనలు తెలయజేస్తూ ప్రభుత్వంచేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ప్రతీ కార్యకర్త బూత్ స్థాయినుంచి ఇంటిఇంటికి తెలయజేయాలని సూచించారు. వార్డులో విభేదాలు లేకుండా కూటమి నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులను కలుపుకొని పనిచేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యకుడు నీలకంఠం, యువనాయకుడు సురేష్ బాస్కర్ దాసాన సత్యనారాయణ, వాసుపల్లి రాంకుమార్, రాజు,పోలరావు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డతీగల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ...





**అడ్డతీగల, పెన్ పవర్,అక్టోబర్ 14:** మంగళవారం అడ్డతీగల లో స్టేట్ పీసీసీ కార్యదర్శి దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో స్టేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిలా జిల్లా అధ్యక్షులు శకత. బుల్లి బాబు పిలుపు మేరకు రాహుల్ గాంధీ చేపట్టిన ఓటుచోరీపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దంగేటి. సత్తిబాబు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ బిజెపి కి తొత్తులుగా వ్యవహరించిందని దంగేటి అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండాలు చేపట్టి సంతకాలు చేయటం జరిగింది, రాహుల్ గాంధీ ఓట్ చోరీ విషయంలో ఎలక్షన్ కమిషన్ తప్పిదాలను బయటపెట్టిన,ప్రభుత్వం కనీస స్పందన లేదు అని దంగేటి సత్తిబాబు విమర్శించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం. భాస్కర్, ఎస్. రమణ, వి.రాంబాబు, కృష్ణ స్వామి, నారాయణ, ప్రభాకర్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# గానామృతం పంచిన ఎస్పీ బాలుకి సోమువీర్రాజు పుష్పాంజలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబరు 14** పద్మవిభూషణ్, పద్మభూషణ్, గానగంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం ప్రేమతో పాటలు పాడారని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. బాలు భౌతికంగా లేకపోయినా ఆయన పంచిన గానామృతం సజీవమన్నారు. ఆయన ఆలపించిన పాటలు వింటుంటే ఆనందంగా ఉంటుందన్నారు. రాకా సాంస్కృతిక సంస్థ , గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం పార్కులో ఏర్పాటుచేసిన ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు విగ్రహాన్ని సోము వీర్రాజు ఆదివారం సందర్శించారు. ఈసందర్బంగా బాలు విగ్రహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు.

శంకరాభరణం వంటి సంగీత భరిత చిత్రంలో బాలు చేత పట్టుబట్టి పుహళేంది పాటలు పాడించారని, ఆ పాటలు అజరామరమని సోము వీర్రాజు ప్రస్తావించారు. పాటలు పాడడమే కాకుండా రామోజీరావు వారి పాడుతా తీయగా ప్రోగ్రాం చేసి, ఎన్నో విషయాలు విడమరిచి చెప్పారని, ఎందరో గాయనీ గాయకులను ప్రోత్సాహం అందించారని ఆయన పేర్కొన్నారు. ఆయన కుమారుడు పాడుతా తీయగా బాగానే చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్పీ బాలు పాటలు వింటుంటే తీయదనంగా, హాయిగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా సోము వీర్రాజు, రామలింగేశ్వరరావులను రాకా కార్యదర్శి జీ. వి రమణ తదితరులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేసారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్షాఆలి, తిరుమల కృష్ణమోహన్, గాదిరాజు రామరాజు, మూడెడ్ల రమేష్, పుసులూరి శేషుకుమార్, రాయుడు చంద్రకుమార్, నూజిళ్ల సూరిబాబు, బొబ్బిలి శ్రీనివాస్, ఎర్ర లక్ష్మణరావు బీజేపీ మండల అధ్యక్షులు షేక్ సాజిద్, సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి, గుర్రాల వెంకట్రావు, అడపా వరప్రసాద్, పన్నాల లక్ష్మి సంతోషిణి, వి కుబేర్ రావ్, పి ఆనంద సాగర్, కంచుమర్తి జగన్నాధరావు, టి ఎస్ ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ ద్వారా ప్రమాద బీమా చెక్కు అందజేత




**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 14:** పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద భీమా కడుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి రూ.15 లక్షలు ప్రమాద బీమా మంజూరైంది. జగ్గంపేట పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై భారత ప్రభుత్వం తపాల శాఖ అనుబంధ సంస్థ పాలసీ క్లైమ్ చెక్కును ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించిన జెడ్.రాగంపేట గ్రామానికి చెందిన కట్టు పద్మనాభం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తపాలా శాఖ 160 సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. మంచి భీమా పథకం తపాలా శాఖ తీసుకురావడం రూ.550 కడితే 10 లక్షలు, రూ.755 భీమా తీసుకుంటే రూ.15 లక్షలు ఆ కుటుంబానికి అండగా అందించడం చాలా అభినందనీయమన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల అందరికీ ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఈ బీమా పథకానికి ప్రచారం కూడా చేస్తామని నవీన్ అన్నారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులకు ఉచితంగా డిజిటల్ లావాదేవీలు చేసుకునేందుకు డాక్ పే మర్చంట్ స్టాండ్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, రాష్ట్ర డైరెక్టర్లు కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వీరంరెడ్డి కాశి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, ఐపిపిబి విశాఖపట్నం రీజియన్ అధికారి వి.పి సురేష్, కాకినాడ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కే.రాజ్ కుమార్, పెద్దాపురం పోస్టల్ సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం నాయక్, మేనేజర్లు బాలాజీ రాజ్, శ్రీనిధి తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ విశాఖ రాక ఆంధ్రప్రదేశ్ కే ఓ అద్భుతం .

- గూగుల్ డేటా విశాఖపట్నం లో చారిత్రాత్మక ఘట్టం. అరకు ఇంచార్జ్ మరియు. విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియారి దున్నుదొర



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 14** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గూగుల్ డేటా సెంటర్ విశాఖ రాకతో రాష్ట్రం యొక్క తీరు మారన్నదని అల్లూరి జిల్లా ఇన్చార్జ్ మరియు విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియారీ దొను దొర అన్నారు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విజనరీతో రాష్ట్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. గూగుల్ తో ఒప్పందం. దాదాపు. 1,33,000 కోట్లు పెట్టుబడితో విశాఖలో గూగుల్ అడుగుపెడుతుందని సియారీ దొన్ను దొర అన్నారు తద్వారా రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు గూగుల్ తో పాటు అనేక అనుబంధ సంస్థలు కూడా విశాఖలో అడుగుపెట్టనునాయి అని తెలియజేశారు. అంతేకాకుండా గూగుల్ సంస్థ విశాఖపట్నంలో భారీ పెట్టుబడులతో ముందుకు రావడంతో రాష్ట్ర ప్రజలు సంబరాలు చేసుకున్నారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో మోహిత్ శివ సాయి యాదవ్ విజయం

భవిష్యత్తుకు స్ఫూర్తిదాయక ఉదాహరణ



**ములగాడ, పెన్ పవర్, అక్టోబర్ 14 :** రాజమండ్రి: స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న మోహిత్ శివ సాయి యాదవ్, రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి తన నైపుణ్యాన్ని చాటాడు.మొదట, సెప్టెంబర్‌లో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మోహిత్, అక్టోబర్ 12, 13, 14 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 30-32 కేజీల విభాగంలో విజేతగా నిలిచాడు.

పారిశ్రామిక ప్రాంతానికి ప్రతిష్ట, గౌరవం తెచ్చే విధంగా మోహిత్ ఈ విజయం సాధించారని, కుటుంబ సభ్యులు, సీనియర్ బాక్సర్లు అభినం దనలు తెలిపారు, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో విజయాలు సాధించాలనే ఆకాంక్షతో మోహిత్‌ను ప్రోత్సహించారు.

# ఘనంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుక

- ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేసి రోగులకు పాలు రొట్టె పంపిణీ చేసిన మండల టీడీపీ నాయకులు.
- టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 14.** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, రాష్ట్ర జీసీసీ చైర్మన్, కిడారి శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు, పంపిణీ చేసిన అనంతరం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉంటూ సుఖ సంతోషాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతు ప్రజా సేవకై ముందుండి నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఏ తిరుపతి రావు, పి ఏసిఎస్ చైర్మన్ ఎస్ బాబూజీ, సర్పంచ్లు వండేడబు లక్ష్మణ్, కె శివశంకర్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు,మాజీ మండల అధ్యక్షులు బలరాం, రామస్వామి, నీలకంఠం పాత్రో, మాణిక్యం, మాజీ సర్పంచ్ నీలకంఠం, ఉపాధ్యక్షులు పి కామేశ్వరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్నిబాబు, పిఏసిఎస్ డైరెక్టర్ ఆర్ గణపతి, ఉప కార్యదర్శి బి రామారావు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల జోరు..ప్రజల బేజారు..

- మద్యం దుకాణదారులే నేరుగా సరఫరా
- ఆదాయం పెంచుకునేందుకు ఇదో కొత్తరకం ఎత్తుగడ
- ముడుపులు మత్తులో ఎక్సైజ్ అధికారులు..



**అన్నవరం, పెన్ పవర్,అక్టోబర్14 :** కాకినాడ జిల్లా అన్నవరంలో బెల్ట్ షాపుల జోరు ఊపందుకున్నాయి. అన్నవరం గ్రామంలో పాత బస్టాండ్ సెంటర్లో 1, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో 1, గ్రామ శివారున బెండపూడి పరిధిలో 2 మద్యం దుకాణాలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక నిర్దేశించిన సమయంలో మాత్రమే మద్యం దుకాణాలు తెరవాల్సి ఉంది. అలా కాకుండా మనల్ని ఎవడ్రా ఆపేది అన్న తరహాలో 24 గంటలూ మందుబాబులకు మద్యాన్ని అందుబాటులో ఉంచడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పైగా ఎవరైనా పిర్యాదు చేసినా వెంటనే మద్యం దుకాణదారుడికి సంబంధిత సమాచారాన్ని చేరవేయడం ఇక్కడ పరిపాటిగా మారిపోయింది. ఇటీవల కాలంలో మద్యం దుకాణదారులు సిండికేట్ గా మారి మందుబాబులు జేబు గుల్ల చేసే పనిలో పడ్డారు. ప్రతీ క్వార్టర్ బాటిల్ పైన ఎమ్మార్పీ ధర కంటే రూ.10లు అదనంగా వసూలు చేస్తున్నా చర్యలు మాత్రం శూన్యం. ఇలా అదనంగా వసూలు చేసిన రూ. 10 లు సొమ్మే నెలకు రూ.5లక్షలు పైబడే ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. అలాగే బెల్టు షాపుల నిర్వాహకులు ఇంతకుముందు వరకు మద్యం దుకాణాలకు వెళ్లి మద్యం బాటిళ్లను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసి చిన్న చిన్న బడ్డీ కొట్టులో ఒక్కొక్క బాటిల్ పై రూ. 50లు అదనంగా వేసుకొని అమ్ముకునేవారు. ప్రస్తుత తరుణంలో మద్యం సిండికేట్ దారులు తమ ఆదాయ వనరులు పెంచుకునేందుకు సరికొత్త ప్రయోగానికి తెరతీసి ప్రతీ రోజు ప్రయివేటు ఆటోలో మద్యం బాటిళ్ల కేసులను ఇంటింటికీ రేషన్ మాదిరిగా గ్రామంలోని ప్రతీ బడ్డీ కొట్టుకు తరలించడం విశేషం. అన్నవరం లోని రైల్వే స్టేషన్ రోడ్డులో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనార్థం నిత్యం వందలాది మంది భక్తులు రైల్వే స్టేషన్ రోడ్డు మార్గం లో కాలినడకన వస్తుంటారు. మందుబాబులు ఆగడాలకు,వికృత చేష్టలకు రోడ్డు వెంబడి వెళ్లే మహిళలు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు జాడ అన్నవరం లో ఎక్కడా కనిపించ లేదంటే అతిశయోక్తి కాదు. మద్యం సిండికేట్ ల మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు తూగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టుషాపులు, మద్యం బాటిళ్లపై అదనపు ధరలు వంటివాటిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు దృష్టి సారించాలని రాజకీయ ప్రలోభాలకు తలొగ్గకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అకాల వర్షానికి నేల కూలిన వరి పంట



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 14:**ఆరు కాలాల కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయంలో మబ్బులు కమ్ముకొని ఒక్కసారిగా అకాల వర్షం కురవడంతో వరి పంట పూర్తిగా నేలకూలింది. వరి పంట నెల కూలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సీతానగరం మండలంలోని వంగలపూడి గ్రామంలో వరి పొలాలు కొద్ది రోజులైతే పంట చేతికి వస్తుంది అలాంటి తరుణంలో ఆకస్మాత్తుగా సోమవారం గాలితో కూడిన భారీ వర్షం కురిసింది. వంగలపూడిలో పంట పోలాలు సూమారు 810 ఎకరాలు వరి పంట సాగు చేశారు. దీంతో వెన్ను దశలో ఉన్న వరి పంట దాదాపు 5ఎకరాలు నేలకూలినట్లు రైతులు అంటున్నారు. ఎకరాకు 40వేలు ఖర్చు చేసి వరి పంటను సాగు చేసినట్లు రైతులు అంటున్నారు.అకాల వర్షం అన్నదాతను ఆగమాగం చేస్తూ తీరని నష్టం మిగులుస్తున్నది. ఊహించని విధంగా సోమవారం కురిసిన వడగండ్ల వాన రైతన్నలకు కడగండ్లు మిగిల్చిందిని రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన ధాన్యం గింజల్ని నీటిపాలు చేశాయని ఆరుగాలం శ్రమించి పండించిన పంట తన కళ్లెదుటే నీటి పాలైన తీరుని చూసి రైతన్నలు కంటతడి పెట్టారు. ప్రభుత్వం వెంటనే చిన్న సన్న కారు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో వాడవాడలా బెల్ట్ షాపులు





- మాజీ మంత్రి, వైసిపి ఇన్చార్జి తోట నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 14:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాడవాడలా బెల్టుషాపులు వెలిశాయని మాజీమంత్రి, జగ్గంపేట వైసిపి ఇన్చార్జి తోట నరసింహం అన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మంగళవారం నకిలీ మద్యం విక్రయాలు, ప్రభుత్వ విధానాలపై జగ్గంపేటలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట వైసీపీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీగా బయలుదేరి జగ్గంపేట సెంటర్ కు చేరుకుని నిరసన తెలిపారు. అనంతరం జగ్గంపేట పోలీస్టేషన్ లో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీఐకు అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందన్నారు. ఎక్కడికక్కడ ప్రతి దిక్కున మద్యం అమ్ముతున్నా సరే ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత తోటరాంజీ, వైసిపి జగ్గంపేట మండలం అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీపావళి సామాన్ల రిటైల్ షాపులకు స్థల పరిశీలన



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 14:** జగ్గంపేట నుంచి మల్లిసాల రోడ్డులో దీపావళి రిటైల్ షాపులు పెట్టే స్థలాన్ని మంగళవారం జగ్గంపేట తహసిల్దార్ జేవిఆర్ రమేష్, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీ హరిరాజు, జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ రత్నరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రిటైల్ టెంపరరీ లైసెన్స్ హెూల్డర్స్ కు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. షాపుకు షాపుకు మూడు మీటర్ల దూరం ఉంచాలని, ఫైర్ నివారణ జాగ్రత్తలు తీసుకోవాలని, వాటర్ డ్రమ్స్, ఇసుక, ఫైర్ ఎగ్జిస్టర్ పెట్టుకోవాలన్నారు. కొనుగోలు దారుల వాహనాల పార్కింగ్, ఇతర ప్రమాద నివారణ జాగ్రత్తలు అమ్మకం దారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగేశ్వరరావు రెవిన్యూ, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 14:** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా నూతన జేసీ ని కలిసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,అక్టోబర్ 14:**ఏలూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై జేసీతో చర్చించారు. ప్రభుత్వ పథకాలు అమలు ప్రజా సేవలు మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు వారు తెలిపారు. వీరితో పాటు టిడిపి సీనియర్ నాయకులు జయవరాపు శ్రీరామమూర్తి ఉన్నారు.

## జీవన ఎరువుల వాడకం భూసారాన్ని పెంచుతుంది

- డాక్టర్ సీతారామ శర్మ
- రసాయన ఎరువుల వినియోగం 25 శాతం తగ్గుతుందంటూ రైతులకు అవగాహన



**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 14:**కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో సోమవారం జీవన ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం, పెద్దాపురం సమన్వయకర్త డాక్టర్ ఏ. సీతారామ శర్మ హాజరయ్యారు. ఆయన రైతులకు జీవన ఎరువుల వాడకం పద్ధతి,వాటి ప్రయోజనాలను విశదీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సీతారామ శర్మ మాట్లాడుతూ, "అజోస్పిరిల్లం, ఫాస్ఫరస్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా (పిఎస్బి), పొటాష్ సొల్యూబులైజింగ్ బ్యాక్టీరియా (కెఎస్బి)" వంటి జీవన ఎరువులను వాడడం వల్ల రసాయన ఎరువుల వినియోగం సుమారు 25 శాతం వరకు తగ్గుతుంది అని చెప్పారు. జీవన ఎరువులు భూసారాన్ని, భూఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయని, రైతు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. రసాయన ఎరువుల అధిక వినియోగం భూసారాన్ని దెబ్బతీస్తుందని, జీవన ఎరువుల వాడకం సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుందని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, కూటమి నాయకులు యాళ్ళ ఆంజనేయ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సి ద్వారా 40 మంది ఉపాధ్యాయులు



**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 14** రౌతులపూడి మండలంలోమెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సోమవారం మండల విద్యాశాఖ అధికారులు సతీష్, కొండబాబు
నూతనంగా అభినందనలు తెలియజేస్తూ మండలానికి ఆహ్వానించారు. రౌతులపూడి మండల యూటీఎఫ్ శాఖ నూతన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ సర్వీస్ రిజిస్టర్, టీచర్స్ డైరీ, సి ఎల్ ఫారమ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు హరిబాబు నాగరాజు మాస్టారు, తాత బాబు మాస్టారు, ఎల్లయ్య మాస్టారు, ఎం ఐ ఎస్ ఎరకీయ నాయుడు పాల్గొన్నారు.

## కోరుమిల్లి లో మళ్ళీ మొదలైన చర్చ్ వివాదం...





**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 14:**మండలం లోని కోరుమిల్లి గ్రామంలో మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకుల తెర వెనుక రాజకీయాలతో కోరుమిల్లి గ్రామంలోని చర్చి - స్కూల్ వివాదం మళ్ళీ మొదటికి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కోరుమిల్లి గ్రామం లో మదర్ థెరిస్సా ప్రవేటు పాఠశాల ఆవరణలో క్రైస్తవ చర్చి నిర్వహించడం వల్ల, హిందువుల మనోభావాలను దెబ్బతింటున్నాయని ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద హిందూ పరిరక్షణ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. సంబంధిత చర్చి యజమానికి వారం రోజుల లోపు వాటికి సంబంధించిన పత్రాలను చూపాలని పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మండల విద్య శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించిన అధికారులు చర్చి నిర్వహకులు క్రైస్తవ సంఘ పెద్దలతో చర్చి విషయం పై చర్చలు జరిపారు. ఈ వివాదం సర్దుమనిగింది అనుకునే లోపు, ఈ నెల 12వ తేదీ ఆదివారం మదర్ థెరిస్సా స్కూల్ వద్ద క్రైస్తవ ప్రార్ధనలు చేస్తున్నారు అనే విషయం తెలియడంతో గ్రామస్తులు కొంత మంది అక్కడకి వెళ్లి అడుగగా, ఇరు మతల వారి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఈ విషయం పై వారు పంచాయతీ కార్యదర్శి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. స్కూల్ వద్ద క్రైస్తవ చర్చి ని తొ లగించాలంటే గ్రామంలోని హిందూ దేవాలయాలు అన్నీ కూడా తొలగించాలని ,చర్చి నిర్వాహకులు అన్నట్లు, హిందూ పరిరక్షణ సభ్యులు మీడియా ముందు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ విషయం పై నిర్లక్ష్యం వహించడం వల్లే తరచూ ఈ వివాదాలు గ్రామంలో చోటుచేసుకున్నాట్లుగా బహిరంగంగా ప్రజలు విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు హిందూ మత సంఘ పెద్దలు ఇచ్చిన పిర్యాదు మేరకు అంగర పోలీసులకు సమాచారం ఇచ్చారు.గ్రామం లో శాంతి భద్రతలకు ఎటువంటి విఘతాలు కలగకుండా ఉండేందుకు అంగర పోలీసు పికెట్టును ఏర్పాటు చేసారు.

## పాలిటిక్స్ లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..



**కడప, అక్టోబరు 14, పెన్ పవర్:** ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల. మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి. రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు. వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

## 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

**విజయవాడ, అక్టోబరు 14, పెన్ పవర్:** విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది. ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4–5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు. ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్‌ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు. విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్టుల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కలేటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతో విజయవాడ రైల్వేస్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:**

రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు. నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి..



సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చున్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

**విశాఖపట్టణం, అక్టోబరు 14, పెన్ పవర్:**
జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు. అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

విశాఖకు కాగ్నిజెంట్...

గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ.1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ %ు% హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది," అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు %ూ×%, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం %×ు% సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి. గూగుల్ , టీసీఎస్ వంటి కంపెనీలు డేటా సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాయి. సిఫీకి శంకుస్థాపన జరుగుతోంది. కాగ్నిజెంట్ విస్తరణతో పాటు, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి టైర్–1 నగరాల నుంచి టైర్–2లకు మొబిలిటీ పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు అంచనా. "ఈ పెట్టుబడి ప్రాంతీయ వృద్ధిని ఇంధనపోస్తుంది. విజయవాడ, తిరుపతిలో 22 లక్ష చదరపు అడుగుల కో–వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉన్నాయి," అని మంత్రి లోకేష్ ఇంతకు ముందే ప్రకటించారు. కాగ్నిజెంట్ %చీూుణూూ%–100లో భాగం. రవి కుమార్ 2023 జనవరి నుంచి సీఈఓగా బాధ్యతలు చూస్తున్నారు. ఈ పర్యటనతో ఆంధ్రప్రదేశ్ %×ు% రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## 22 ఏ కిందకు ఎకరాల భూమి అమ్మకోలేరు..వాడుకోలేరు

**ఏలూరు, అక్టోబరు 14, పెన్ పవర్:** కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు. మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# నితీష్, సాయి సుదర్శన్‌లకు రూ.లక్ష.. టెస్టుల్లో కూడా ఐపీఎల్ తరహాలో అవార్డులు





**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించి 2–0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం (అక్టోబర్ 14) ముగిసిన ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో విండీస్ ను చిత్తు చిత్తుగా ఓడించింది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ లో పోరాడిన వెస్టిండీస్ కేవలం 121 పరుగుల టార్గెట్ ను మాత్రమే ఇండియా ముందు ఉంచగలిగింది. 121 పరుగుల టార్గెట్ ను ఇండియా మూడు వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసి గెలిచింది. ఈ మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో భాగంగా ఎవరెవరు ఏ అవార్డు గెల్చుకున్నారో ఇప్పుడు చూద్దాం..

**నితీష్ రెడ్డి – రూ.1 లక్ష – లాంగెస్ట్ సిక్స్ (89మీ సిక్స్):**

రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో నితీష్ కుమార్ 89 మీటర్ల సిక్సర్ బాదాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన నితీష్.. ఓవరాల్ గా 54 బంతుల్లో 4 ఫోర్లు, రెండు సిక్సర్లతో 43 పరుగులు చేసి ఒక చక్కటి క్యామియో ఆడాడు.

**షాయ్ హోప్ – రూ. 1 లక్ష – బెస్ట్ వెస్టిండీస్ బ్యాటర్:**

రెండో టెస్టులో వెస్టిండీస్ ఓడిపోయినప్పటికీ వికెట్ కీపర్ బ్యాటర్ షాప్ హోప్ ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో 36 పరుగులు చేసి పర్వాలేదనిపించిన హోప్.. రెండో ఇన్నింగ్స్ లో 102 పరుగులు చేసి జట్టును ఇన్నింగ్స్ తేడాతో ఓడకుండా కాపాడాడు.

**యశస్వి జైస్వాల్ – రూ.1 లక్ష – గ్రేట్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్**

టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ గ్రేట్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో దాదాపు 70 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసిన జైశ్వాల్ 258 బంతుల్లో 175 పరుగులు చేసి దురదృష్టవశాత్తు రనౌట్ రూపంలో వెనుదిరిగాడు. జైశ్వాల్ ఇన్నింగ్స్ లో 22 ఫోర్లున్నాయి.

**సాయి సుదర్శన్ – రూ.1 లక్ష – క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్**

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ ఆడుతున్నప్పుడు ఓపెనర్ కాంప్ బెల్ క్యాచ్ కు షార్ట్ లెగ్ లో సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. జడేజా బౌలింగ్ లో బలంగా స్వీప్ షాట్ ఆడిన ఈ విండీస్ ఓపెనర్.. సాయి సుదర్శన్ రెప్పపాటులో పట్టిన అద్భుతమైన క్యాచ్ కు వెనుదిరిగాడు.

**కుల్దీప్ యాదవ్ – రూ.1 లక్ష – మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్**

టీమిండియా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో విండీస్ జట్టును తిప్పలు పెట్టాడు. తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్లు పడగొట్టిన కుల్దీప్.. రెండో ఇన్నింగ్స్ లో మూడు వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**రవీంద్ర జడేజా – రూ.2.5 లక్షలు – మ్యాన్ ఆఫ్ ది సిరీస్**

సిరీస్ లో ఆల్ రౌండ్ షో తో ఆకట్టుకునే జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. ఈ సిరీస్ లో ఒకేసారి బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చిన జడేజా తొలి టెస్టులో సెంచరీ (104) చేసి అదరగొట్టాడు. రెండు టెస్టుల్లో బౌలింగ్ లోనూ రాణించి 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# హర్షిత్ రాణా ఎంపికపై మాజీ క్రికెటర్ విమర్శలు.. తీవ్రంగా స్పందించిన గంభీర్

**గంభీర్ కోసం ఎప్పుడూ తల ఊపే హర్షిత్ రాణాను ఎంపిక చేశారన్న క్రిస్ శ్రీకాంత్**

**ఇలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు అన్న గౌతమ్ గంభీర్**

**మెరిట్ ఆధారంగానే హర్షిత్ రాణాను ఎంపిక చేశామని స్పష్టీకరణ**



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్‌పై భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనకు వన్డే జట్టుకు బౌలర్ హర్షిత్ రాణాను ఎంపిక చేయడంపై క్రిస్ శ్రీకాంత్ చేసిన విమర్శలను గంభీర్ ఖండించాడు.తన యూట్యూబ్ ఛానల్‌లో శ్రీకాంత్.... గంభీర్ కోసం ఎప్పుడూ తల ఊపే హర్షిత్ రాణాను ఈ పర్యటనకు ఎంపిక చేశారని పేర్కొన్నాడు. శ్రీకాంత్ వ్యాఖ్యలపై గంభీర్ తీవ్రంగా స్పందించాడు.ఈ వ్యాఖ్యలను గంభీర్ తప్పుబడుతూ, ఇది సిగ్గుచేటని, సొంత యూట్యూబ్ ఛానల్ కోసం 23 ఏళ్ల క్రికెటర్‌ను విమర్శించడం సరికాదని మండిపడ్డాడు. ఇది అన్యాయమని అన్నాడు. హర్షిత్ రాణాను మెరిట్ ఆధారంగానే జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు స్పష్టం చేశాడు.హర్షిత్ రాణా తండ్రి సెలక్షన్ కమిటీలో లేరని, ఆయన మాజీ క్రికెటర్ కాదని, ఎన్‌ఆర్‌ఐ కూడా కాదని గంభీర్ తెలిపాడు. హర్షిత్ తన సామర్థ్యంతో క్రికెట్ ఆడుతున్నాడని, అలాగే కొనసాగుతాడని భరోసా ఇచ్చాడు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరికాదని గంభీర్ సూచించాడు.హర్షిత్ రాణా పది మ్యాచ్‌లలో 19 వికెట్లు తీశాడని గంభీర్ గుర్తు చేశాడు. ఆ నైపుణ్యం కూడా సరిపోదని అనుకుంటే సెలక్షన్ కమిటీ అతడిని తప్పిస్తుందని అన్నాడు. సామర్థ్యం ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేయడానికి సెలక్టర్లు ఉన్నారని పేర్కొన్నాడు. 23 ఏళ్ల క్రికెటర్ గురించి ఏది పడితే అది మాట్లాడితే అతని మనస్సుపై ప్రభావం పడుతుందనే విషయాన్ని గుర్తించాలని గంభీర్ హితవు పలికాడు.

# నేను ఫిట్‌గానే ఉన్నా.. మీరే నన్ను పట్టించుకోలేదు: సెలక్టర్లపై షమీ విమర్శలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ ఆస్ట్రేలియాతో జరగనున్న వైట్ బాల్ సిరీస్ లో చోటు దక్కించుకోలేకపోయాడు. అక్టోబర్ 4న ప్రకటించిన ఈ స్క్వాడ్ లో షమీని కనీసం పరిగణించలేనట్టు సమాచారం. షమీని ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి పూర్తిగా పక్కన పెట్టిన సెలక్టర్లు ఇకపై వన్డేల్లోనూ చెక్ పెట్టబోతున్నట్టు పరోక్షంగా హింట్ ఇచ్చేశారు. మూడు ఫార్మాట్ లలో చోటు దక్కించుకోలేకపోతున్న ఈ స్టార్ పేసర్ తన అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాడు. తనని ఎందుకు జట్టులో తీసుకోవట్లేదో పరోక్షంగా సెలక్టర్లకు ప్రశ్నించాడు. తాను ఫిట్ గా ఉన్నానని చెబుతూ భారత జట్టు యాజమాన్యంపై విమర్శలు గుప్పించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీకి సిద్ధమవుతున్న షమీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియో ఒకటి ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు. అలాగే తాను ఫిట్ గా ఉన్నానని జిమ్ లో వ్యాయామం చేస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తనను జట్టు నుంచి తప్పించిన సెలక్టర్లపై విమర్శలు చేస్తూ షమీ ఇలా అన్నాడు..” భారత జట్టు సెలక్టర్లు నా ఫిట్‌నెస్ గురించి నాతో కమ్యూనికేట్ చేయలేదు. నా ఫిట్‌నెస్ గురించి వారికి తెలియజేసేది నేను కాదు. వారు నన్ను అడగాలి. నేను నాలుగు రోజుల క్రికెట్ ఆడగలిగితే, 50 ఓవర్ల వన్డే మ్యాచ్ ఎందుకు ఆడకూడదు? నేను ఫిట్‌గా లేకుంటే నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉండేవాడిని కానీ రంజీ ట్రోఫీకి ఎందుకు సిద్ధమవుతాను”. అని షమీ చెప్పుకొచ్చాడు. వెస్టిండీస్ తో ముగిసిన టెస్ట్ సిరీస్ లో షమీకి చోటు దక్కలేదు. షమీని ఎంపిక చేయకపోవడంపై అగార్కర్ మాట్లాడాడు.” షమీ గురించి నాకు ఎలాంటి అప్‌డేట్ లేదు. అతను దులీప్ ట్రోఫీలో ఆడాడు. కానీ గత రెండు–మూడు సంవత్సరాలలో పెద్దగా క్రికెట్ ఆడలేదు. షమీ రంజీ ట్రోఫీలో బెంగాల్ తరపున ఒకటే మ్యాచ్.. దులీప్ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడని నేను అనుకుంటున్నాను. అతను ఎలాంటి ప్లేయర్ అనే విషయం మాకు తెలుసు. అతను ఎక్కువ క్రికెట్ ఆడాలి”. అని అగార్కర్ అన్నాడు. అయితే షమీ మాత్రం తనను సంప్రదించలేదని నిరాశ వ్యక్తం చేశాడు. వాస్తవానికి ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడం షమీ కెరీర్ పై ప్రతికూల ప్రభావం చూపించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున 9 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అప్పటికే ఫిట్‌నెస్, ఫామ్ తో ఇబ్బందిపడిన షమీకి ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు చోటు దక్కలేదు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఏ సిరీస్ లోనూ ఇండియా ఏ జట్టులో స్థానం దక్కలేదు. ఇటీవలే ముగిసిన దులీప్ ట్రోఫీలోనూ కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకొని నిరాశపరిచాడు. ఓవరాల్ గా షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది. ఫామ్ లో లేని షమీని తీసుకొచ్చి ఆడించే సాహసం టీమిండియా సెలక్టర్లు చేయకపోవచ్చనే వార్తలు వస్తున్నాయి.

# ట్రెడిషనల్ లుక్‌లో అనసూయా అందాల ఆభరణం

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి, ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసుకుంటున్న అనసూయా భరద్వాజ్ ఎప్పటికప్పుడు ఫ్యాషన్ లుక్స్‌తో ఆకట్టుకుంటూనే ఉంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన సిల్క్ చెక్స్ శారీ ఫోటోలు సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నేవీ బ్లూ బ్లౌజ్, రెడ్ అండ్ యెల్లో చెక్స్ కలయికతో కూడిన శారీతో క్లాసీ లుక్‌లో మెరిసిన అనసూయ, ట్రెడిషనల్ జ్యూవెలరీతో మొత్తం లుక్‌ని హైలెట్ చేశారు.ఆమె హేర్ స్టైల్, జువెలరీ, మేకప్ కలిసి ఆమె లుక్‌కి ప్రత్యేకమైన గ్లామర్ ను తీసుకొచ్చాయి. మూడ్ అన్ స్థాపబుల్ అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంది. ఆ ఫోటోలలో కనిపించిన నేచురల్ స్మైల్, పోజ్, అట్టిట్యూడ్ అన్నీ కలిపి ఒక స్టైలిష్ వైబ్‌ను రిఫ్లెక్ట్ చేస్తున్నాయి.కెరీర్ పరంగా చూస్తే, అనసూయ తన జర్నీని టెలివిజన్ యాంకర్‌గా ప్రారంభించింది. “జబర్దస్త్”, “ఢీ” వంటి షోలతో బుల్లితెర ప్రేక్షకుల మన్ననలు పొందింది. తరువాత ఆమె సినిమా రంగంలో అడుగుపెట్టి రంగస్థలం, పుష్ప: ది రైజ్ వంటి సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించి వెర్సటైల్ యాక్ట్రెస్‌గా నిరూపించుకుంది. ఇక ఇప్పుడు ఓటీటీ, సినిమాలు, ఈవెంట్స్ ఎక్కడైనా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది.పాజిటివ్ రోల్స్‌తో పాటు గ్రే షేడ్స్‌లోనూ తన నటనతో దృష్టిని ఆకర్షించింది. తన ప్రతి పాత్రను డిఫరెంట్‌గా మలచుకునే అనసూయ, స్క్రీన్‌పై కూడా, స్క్రీన్ వెలుపల కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్‌ను కొనసాగిస్తోంది. మొత్తం మీద ఈ ట్రెడిషనల్ సారీ లుక్‌లో అనసూయ చూపించిన కాన్ఫిడెన్స్, గ్రేస్ సోషల్ మీడియాలో మరలా చర్చనీయాంశమైంది. ఏ లుక్ అయినా తనదైన స్టైల్లో హైలెట్ చేస్తారు అని ఎక్కువమంది పాజిటివ్ గా స్పందిస్తున్నారు.








Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com